ప్రజాశక్తి
బుధవారం 25 డిసెంబర్ 2024
8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

గుణదలలో ప్రత్యేక ప్రార్థనలు

# క్రిస్మస్ కాంతులు

విజయవాడ నగరంతో పాటు ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల్లో క్రిస్మస్ సందడి నెలకొంది. చర్చిలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. నిర్వాహకులు చర్చిలను రంగురంగుల విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. ఘనంగా ఏర్పాట్లు చేశారు. చర్చిల్లో మంగళవారం రాత్రి నుంచే ప్రత్యేక ప్రార్థనలు మొదలయ్యాయి. చర్చిలు శాంతి సందేశాలు, గీతాలాపనలతో ప్రతిధ్వనించాయి. ఈ సందర్భంగా బిషప్‌లు, పాస్టర్లు దైవ సందేశం వినిపించి వ్యాకోపదేశం చేశారు. విజయవాడలోని గుణదల, వన్‌టౌన్, స్టెల్లా కళాశాల వద్ద గల చర్చిల్లో ఏర్పాటు చేసిన క్రీస్తు పుట్టక, క్రిస్మస్ ట్రీలు, పాకలో యేసు, మేరిమాత తదితర ప్రతిమలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

## కృష్ణాజిల్లా డిఎంహెచ్‌ఒగా శర్మిష్ఠ బాధ్యతలు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): కృష్ణాజిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణిగా డాక్టర్ ఎస్.శర్మిష్ఠ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఏలూరు జిల్లా నుంచి బదిలీపై వచ్చిన ఆమెను కార్యాలయ ఉద్యోగులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఇప్పటి వరకు పని చేసిన గీతాబాయి విజయవాడ బదిలీ అయ్యారు.

# రియల్ మాయ !

- అక్రమాలకు అవినీతి అధికారుల దన్ను
- ఫ్యామిలీ మెంబర్ ధ్రువీకరణ లోపాలతో చిలకలపూడిలో లేఅవుట్
- చోడవరం వద్ద కెఇబి కాలువ, కరకట్ట రోడ్డు మధ్యలో లేఅవుట్
- అడ్డగోలుగా సిఆర్‌డిఎ అనుమతులు

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి

సామాన్యులు రియల్ మోసాలకు గురవ్వకుండా చర్యలు తీసుకోవాల్సిన రెవెన్యూ యంత్రాంగం, పట్టణాభివృద్ధి సంస్థల్లో కొందరు అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఆయా విభాగాల్లోని కొందరు మామూళ్ల మత్తులో అక్రమ లేవుట్‌లకు ఊతం ఇస్తున్నారనే ఆరోపణలు వినవస్తున్నాయి. జిల్లాలో ముడా పరిధిలోని చిలకలపూడిలో, సిఆర్‌డిఎ పరిధిలో చోడవరంలో ఏర్పాటు చేసిన లేవుట్లు రియల్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.

బందరు మండలం చిలకలపూడి సర్వే నంబర్ 440లోని ఐదు ఎకరాల్లో రియల్ వెంచర్ వేయడం వివాదంగా మారింది. కుటుంబ సభ్యులు పూర్తి వివరాలను ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్‌లో పేర్కొకుండానే లేఅవుట్‌కు రియల్టర్‌లు అనుమతులు పొందారని ప్రజాసమస్యల పరిష్కార వేదిక (మీకోసం)లో ఫిర్యాదులు అందాయి. సర్టిఫికెట్‌లో లేని కుటుంబంలోని వ్యక్తి లే అవుట్ ఆస్తిలో హక్కు కోరుతూ కోర్టుకు వెళితే ఇక్కడ ప్లాట్ కొనుగోలు చేసిన వినియోగదారులు నష్టపోయే ప్రమాదం ఉంది. లే అవుట్‌కు అనుమతులు ఇచ్చే క్రమంలో క్షేత్రస్థాయిలో భూమిని, రికార్డులను క్షుణంగా పరిశీలించిన తర్వాత మాత్రమే రెవెన్యూ మచిలీపట్నం పట్టణాభివృద్ధి సంస్థ (ముడా) అనుమతించాలి. ఈ నేపథ్యంలో మామూళ్ల మత్తులో రెవెన్యూ, ముడాలోని కొందరు అవినీతి అధికారులు రికార్డులు సమగ్రంగా పరిశీలించకుండానే లేఅవుట్‌కు అనుమతించారనే ఆరోపణలు వినవస్తున్నాయి. ఈ లేవుట్ అనుమతులు ఇవ్వడంలో ఎకరాకు రూ. 2 లక్షలు చొప్పున రూ. 10లక్షల వరకు చేతులు మారినట్లు రెవెన్యూలో చర్చ జరుగుతోంది.

**చోడవరంలో అడ్డగోలుగా లే అవుట్**

పెనమలూరు మండలం చోడవరం వద్ద కరకట్టకు కృష్ణాతూర్పు కాలువ గట్టుకు మధ్య ఐదు ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన లే అవుట్‌కు రెవెన్యూ భూమి కన్వర్షన్ చేయడం, సిఆర్‌డిఎ అనుమతులు ఇవ్వడం చర్చనీయాంశమైంది. సిఆర్‌డిఎ నిబంధనల ప్రకారం లే అవుట్‌కు అనుకుని ఎటువంటి కాలువలు ఉండకూడదు. సమీప ప్రాంతంలో మైన్స్ ఉండకూడదు. లే అవుట్ భూమి డ్రయినేజీ నీరు పంపడానికి అనుకూలంగా ఉండాలి. ఇక్కడ లే అవుట్‌లో డ్రయిన్ నీరు తాగు, సాగు నీటి అవసరాలను తీర్చే కాలువలోకి మాత్రమే పంపడం మినహా వేరొక దారిలేదు. సిఆర్‌డిఎ అధికారులు (మిగతా 2లో)

# పేర్నికి హైకోర్టులో చుక్కెదురు

- పోలీసు నోటీసులు రద్దు చేయాలని దాఖలు చేసిన పిటీషన్ తిరస్కరణ
- పేర్ని సతీమణి జయసుధ బెయిల్ పిటీషన్ విచారణ వాయిదా

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి

మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య (నాని), తనయుడు సాయి కృష్ణమూర్తి (కిట్టు)లకు హైకోర్టులో చుక్కెదురైంది. విచారణకు హాజరుకావాల్సిందిగా పోలీసులు ఇచ్చిన నోటీసులు రద్దు చేయాలని నాని, కిట్టు వేసిన పిటీషన్‌లను మంగళవారం హైకోర్టు తిరస్కరించింది. పౌరసరఫరాల సంస్థ ఇన్వెస్టర్ బఫర్ గోడౌన్‌లో బియ్యం మాయం వ్యవహారంలో నిందితురాలు పేర్ని సతీమణి జయసుధ ఆచూకి కోసం విచారణకు ఆదివారం రెండు గంటలకు రాబర్డ్‌సన్‌పేట స్టేషన్‌కు హాజరు కావాల్సిందిగా నాని ఇంటికి ఇటీవల పోలీసులు నోటీసులు అంటించారు. అయితే పేర్ని నాని, కిట్టులు పోలీసు నోటీసులకు స్పందించలేదు. తాజాగా ఈ నోటీసులు రద్దు చేయాలని నాని, కిట్టు వేసిన పిటీషన్‌ను హై కోర్టు కొట్టేసింది. ఈ కేసులో నిందితురాలు జయసుధ బెయిల్ పిటీషన్‌పై విచారణను బందరు తొమ్మిదవ అదనపు జిల్లా జడ్జి కోర్టు ఈనెల 27వ తేదీకి వాయిదా వేసింది. ఈ కేసులో స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సెలవులో ఉండటంతో కౌంటర్ దాఖలు చేయలేదు. దీంతో కోర్టు వాయిదా వేసింది. ఈ కేసులో మరో నిందితుడు ఇన్వెస్టర్ గోడౌన్ మేనేజర్ మానస తేజ హైకోర్టులో వేసిన క్వాష్ పిటీషన్ వాయిదా పడినట్లు తెలిసింది.

## పిఎంఈజిపితో ఉపాధికి ఊతం

... వార్త 2లో

## అడ్డగోలుగా చేపల చెరువుల తవ్వకాలు

... వార్త 7లో

# 28న ఏకసభ్య కమిషన్ పర్యటన

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

ఈ నెల 28న కృష్ణా, ఎన్‌టిఆర్, ఏలూరు జిల్లాలతో పాటు నూజివీడు కైకలూరు మండలాల్లో ఏకసభ్య కమిషన్ పర్యటించనుంది. ప్రజలు, వ్యక్తులు, సంస్థలు, ఉద్యోగులు, వివిధ కుల సంఘాల నాయకుల నుండి అభిప్రాయాలు, విజ్ఞప్తులు, వినతులు స్వీకరించనుంది. ఈ మేరకు కృష్ణాజిల్లా కలెక్టర్ డికె బాలాజీ మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి షెడ్యూల్ కులాల ఉప-వర్గీకరణపై ప్రభుత్వం నియమించిన విశ్రాంత ఐఎఎస్ రాజీవ్ రంజన్ మిశ్రా నేతృత్వంలో ఏకసభ్య కమిషన్ శనివారం కృష్ణాజిల్లాలో పర్యటించనుందని తెలిపారు. మచిలీపట్నం జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాల్లో ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఏర్పాటు చేసిన సమావేశంలో షెడ్యూల్ కులాల్లోని ఉప కులాల వర్గీకరణకు సంబంధించిన అంశంపై సంబంధిత పూర్వపు జిల్లా, జిల్లా నుండి నూతనంగా ఏర్పడిన జిల్లాలకు సంబంధించిన వ్యక్తులు, సంస్థల నుండి కమిషన్ నేరుగా మెమొరాండం, విజ్ఞప్తులు స్వీకరిస్తుందని పేర్కొన్నారు. కమిషన్‌కు నేరుగా సమర్పించలేని వారు తమ విజ్ఞప్తులను గిరిజన సంక్షేమ శాఖ ప్రధాన కార్యాలయం విజయవాడలో ఏర్పాటు చేసిన ఏకసభ్య కమిషన్ కార్యాలయంలో మెమొరాండం ఇవ్వవచ్చని తెలిపారు. omc-scsubclassification@gmail.com అనే ఈమెయిల్ ద్వారా 2025 జనవరి 9 వరకు తమ విజ్ఞప్తులను సమర్పించుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు.

# ప్రకృతితో మమేకమవ్వాలి : మంత్రి సవిత

**ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ :** చెట్లు పెంచుతూ, సేంద్రీయ సాగు చేస్తూ ప్రకృతితో మమేకమవుదామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖామంత్రి ఎస్.సవిత పిలుపునిచ్చారు. చెట్ల పెంపకంతోనే ఆరోగ్యంతో కూడిన ఆయువు లభిస్తుందని వెల్లడించారు. నగరంలోని మొగల్రాజపురంలో ఈ నెల 21 నుంచి ప్రారంభమైన ఏపీ ఫ్లవర్ షోను మంత్రి సవిత మంగళవారం సందర్శించారు. ఫ్లవర్ షో ఏర్పాటు చేసిన 70 స్టాళ్లను మంత్రి తిలకించారు. ప్రతి స్టాల్ దగ్గరకెళ్లి మొక్కలు, వాటి రకాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి పలు మొక్కలు, సేంద్రీయ ఆహార ఉత్పత్తులను కొనుగోలు చేశారు. అనంతరం తనను కలిసిన విలేకరులతో మంత్రి సవిత మాట్లాడారు. విజయవాడలో వరుసగా అయిదు పర్యాయాలు ఫ్లవర్ షోలు ఏర్పాటు చేసిన నిర్వాహకుడు గరిమెళ్ల జానకీరామ్‌ను అభినందించారు. ప్రస్తుతం పెరుగుతున్న కాలుష్యం నేపథ్యంలో మొక్కలు పెంపకం ఎంతో అవసరమన్నారు. రోజు రోజుకూ పెరుగుతున్న గ్లోబల్ వార్మింగ్‌తో ఉష్ణోగ్రతలు భూమి వేడెక్కుతోందని ఆందోళన వ్యక్తంచేశారు. గత వేసవిలో నమోదైన ఉష్ణోగ్రతలే ఇందుకు నిదర్శనమన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటి ముందు మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. సేంద్రీయ ఉత్పత్తులను ఆహారంగా తీసుకోవడం వల్ల ఆరోగ్యవంతమైన జీవనం లభిస్తుందన్నారు. వివిధ రకాల మొక్కల స్టాళ్లను గుంటూరు, భీమవరం, కాకినాడ, బాపట్ల, కడియంతో పాటు తమిళనాడు, తెలంగాణా, కర్నాటక, మహారాష్ట్రకు చెందిన వారు కూడా ఏర్పాటు చేశారన్నారు.

మొక్కలు చూస్తున్న మంత్రి సవిత

## మొదటిపేజీ తరువాయి

### రియల్ మాయ!

లే అవుట్ దరఖాస్తు మొదలుకుని ఐదుసార్లు క్షేత్రస్థాయిలో తనికీలు నిర్వహించాలి. మొదటిగా తాత్కాలిక లే అవుట్ ప్లాన్ ఇవ్వాలి. అన్ని అంశాలు పరిశీలించిన తర్వాత మాత్రమే పూర్తి స్థాయిలో లే అవుట్ ప్లాన్ ఇవ్వాలి. ఒక పక్క కాలువ, మరోపక్క కరకట్ట రోడ్డు మధ్యలో నివాస స్థలాల లేవుట్‌కు ఎలా అనుమతించారనేది ప్రశ్నార్ధకం. లే అవుట్ ఏర్పాటు చేసే క్రమంలో ప్రధాన కాలువగట్టుపై ఫెన్సింగ్ ఏర్పాటు చేసినా ఇరిగేషన్ అధికారులు ఎవ్వరూ కన్నెత్తి చూడలేదు. ఈ నేపథ్యంలో అవినీతి అధికారుఉలు, అధికార పార్టీ నాయకుని అండతోనే ఇక్కడ అడ్డగోలుగా లే అవుట్‌కు అనుమతులు పొందగలిగారని తెలుస్తోంది. ఈ వెంచర్ ఏర్పాటులో రూ.15 లక్షల వరకు చేతులు మారాయనే ఆరోపణలు వినవస్తున్నాయి.

## బందోబస్తు ఏర్పాట్లు పరిశీలన

**ప్రజాశక్తి-విజయవాడ:** పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు మంగళవారం దుర్గా ఘాట్ సమీపంలోని మోడల్ గెస్ట్ హౌస్ లోని కమాండ్ కంట్రోల్‌లో సి.సి.కెమెరాల ద్వారా, డ్రోన్ కెమెరాల లైవ్ వీడియోల ద్వారా అన్ని ముఖ్య ప్రదేశాలలో భక్తుల రద్దీని పరిశీలించి ఆయా సెక్టార్ లో విధులు నిర్వహించు అధికారులకు సిబ్బందికి పలు ఆదేశాలిచ్చారు. ఎక్కడా ఎటువంటి పొరపాట్లు జరుగకుండా తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు ఇచ్చారు. అస్త్రం యాప్ ద్వారా నగరంలోని ట్రాఫిక్ రద్దీని పరిశీలించి ట్రాఫ్ఫిక్ అధికారులకు సూచనలు ఇస్తూ అప్రమత్తం చేశారు. పోలీస్ కమీషనర్ మోడల్ గెస్ట్ హౌస్ లోని కమాండ్ కంట్రోల్‌లో విధులు నిర్వహిస్తున్న ఫైర్, ఎలక్ట్రిసిటి, రెవెన్యూ, హెల్త్, దేవస్థాన, ఇతర శాఖల అధికారులు, సిబ్బందితో వారు చేస్తున్న విధులపై , భవాని యాత్రికుల వారి ప్రయాణం సులభతరం చేయడానికి ఇంకా ఎటువంటి చర్యలు తీసుకుంటే బాగుంటుంది అనే విషయం పై కూలకుషంగా చర్చించారు. ఈ సందర్భంగా చైల్డ్ మానిటరింగ్ సిస్టంను విరివిగా భవాని యాత్రికుల వారి పిల్లల కోసం వినియోగించేలాగా అందరికి అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిపి గౌతమి షాలి, టెంపుల్ ఈఓ కే.ఎస్ రామారావు, ఎడిసిపి జి.రామకృష్ణ పాల్గొన్నారు.

## సంజా ఉత్సవ్ పోస్టర్ విడుదల

**ప్రజాశక్తి-విజయవాడ:** విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర మంగళవారం ఉదయం ప్రధాన కార్యాలయంలోని తమ చాంబర్లో సంజా ఉత్సవ్ ఎస్‌హెచ్‌జి మేళ 2024- పోస్టర్‌ను అర్బన్ కమ్యూనిటీ డెవలప్మెంట్ అధికారులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల ఉత్పత్తులను ప్రోత్సహించేందుకు ఈ నెల 26 నుండి 30 వరకు ఈ మేళా ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మేళాలో స్వయం సహాయక సంఘాలు తయారుచేసిన ఉత్పత్తులను ఉదయం 10 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు ప్రదర్శించడం, అమ్మకాలు జరుగుతాయన్నారు. పటమటలోని మేరీస్ స్టెల్లా కాలేజ్ ఇండోర్ స్టేడియంలో ఈ సంజా ఉత్సవ్ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ మేళాలో 100కు పైగా చేనేత, స్వదేశీ ఉత్పత్తుల స్టాల్ ఉండబోతున్నాయన్నారు. కేవలం ప్రదర్శన, అమ్మకాలు కాకుండా సాంస్కృతిక కార్యక్రమాలు, కిడ్స్ ప్లే మరియు ఫుడ్ కోర్ట్ కలవని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఓయుసిడి వెంకట నారాయణ, టెక్నికల్ ఎక్స్పర్ట్స్ ఫణి కుమార్, సుజాత, రవిశంకర్, సి ఓ శ్రీనివాస్, ఎంఐఎస్ లక్ష్మి నారాయణ పాల్గొన్నారు.

# పిఎంఈజిపితో ఉపాధికి ఊతం : ఎంపి

**ప్రజాశక్తి-విజయవాడ:** స్వయం ఉపాధితో పాటు మరో పది మందికి ఉపాధి చూపేందుకు, జీవితంలో ఉన్నతికి ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం (పీఎంఈజీపీ) ఉపయోగపడుతుందని, ఈ కార్యక్రమంపై రానున్న జనవరిలో నియోజకవర్గాల వారీగా విస్తృత అవగాహనా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లో పీఎంఈజీపీపై పరిశ్రమలు, నైపుణ్యాభివృద్ధి, డీఆర్‌డీఏ తదితర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ యువత ఆసక్తికి అనుగుణంగా స్వయం ఉపాధి మార్గాలను చూపడం ద్వారా సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుందని, ఈ క్రమంలో పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో క్రెడిట్ లింక్డ్ రాయితీ పథకమైన పీఎంఈజీపీపై పెద్దఎత్తున అవగాహన కల్పించాల్సిన అవసరముందని అన్నారు. కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మాట్లాడుతూ పారిశ్రామికంగా, ఉపాధి కల్పన పరంగా జిల్లాను ముందు వరుసలో నిలిపేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల స్వయం ఉపాధి పథకాలు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను అర్హులైన వారు సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. జిల్లాలో దాదాపు 40 వేల ఎంఎస్‌ఎంఈలు ఉన్నాయని, ఒకవైపు ఎంఎస్‌ఎంఈల అభివృద్ధిపై దృష్టి సారిస్తూనే మరోవైపు యువతను పరిశ్రమల ఏర్పాటు దిశగా ప్రోత్సహించనున్నట్లు తెలిపారు. పీఎంఈజీపీ ద్వారా దాదాపు 1,056 రకాలకు సంబంధించిన యూనిట్లు ఏర్పాటు చేసుకునేందుకు అవకాశముందని వివరించారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల అధికారి బి.సాంబయ్య, ఎల్‌డీఎం కె.ప్రియాంక, డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎస్.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపి శివనాథ్, కలెక్టర్ లక్ష్మీశ

## సిఎం నిర్ణయం పట్ల హర్షం

**విజయవాడ:** రాష్ట్రంలోని 104 బిసి వసతి గృహాల్లో ఎస్ఆర్ శంకరన్ నాలెడ్జి సెంటర్స్ ప్రారంభించాలని, నైపుణ్య విద్యలో భాగంగా స్పోకెన్ ఇంగ్లీష్, సోషల్ ఎమోషనల్ స్కిల్స్, నైతిక విలువలు, నీతిశాస్త్రం, డిజిటల్ లిటరసీ, న్యాయ అవగాహన, క్రమశిక్షణ తదితర అంశాలను ఈ సెంటర్ల ద్వారా విద్యార్థులకు బోధించడం జరుగుతుందని సిఎం చంద్రబాబు ప్రకటించం పట్ల ఎస్ఆర్ శంకరన్ మెమోరియల్ కమిటీ కన్వీనర్, మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్ హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో వక్తలు మాట్లాడుతూ ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీ, మహిళలు తదితర వర్గాలను పరిగణణలోకి తీసుకుని సంక్షేమాన్ని సమగ్రంగా విస్తరించి అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి బుట్టి రాయప్ప, డిబిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మేళం భాగ్యారావు, ఇన్సాఫ్ రాష్ట్ర కన్వీనర్ సయ్యద్ అఫ్సర్, కెవిపిసిఎస్ నాయకులు పరిశపోగు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## మేయర్, కమిషనర్ క్రిస్మస్ శుభాకాంక్షలు

**ప్రజాశక్తి-విజయవాడ**

నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, కమిషనర్ ధ్యానచంద్ర నగర ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు వారు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రజల కోరిక ఏదీ అసంపూర్ణంగా మిగిలిపోకూడదని, ఏ కల నెరవేరకుండా ఆగిపోకూడదని, ఈ క్రిస్మస్ అందరికి అంతులేని ఆనందాన్ని ఇవ్వాలని, ప్రజల హదయంలోని ప్రతి కల నెరవేరాలని కోరుకుంటూ వారు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. క్రిస్మస్ నగర ప్రజలందరి జీవితంలో ప్రేమ, ఆనందం, సంతోషాన్ని ఇవ్వాలనీ, ప్రశాంతతను, మరపురాని జ్ఞాపకాలను అందించాలని వారు కోరారు.

**CHANGE OF SURNAME**

**I, CHINNAM SREE BABU (old name)** Door.No.15-6, Flat No.SF-1, Kosaraju Residency, Main Road, Yanamalakuduru, Penamaluru Mandal, Krishna District, Andhra Pradesh My Name has been changed to **CHENNAM SREE BABU (New name)**. Hereafter my name is known as **CHENNAM SREE BABU.**

**CHANGE OF SURNAME**

**I, MOHAMMAD MALIK c/o. SHAIK MEERA SAHEB (Old Name)**
Residing at D.No.32-30-2, S5, 2nd Floor, Sri Sai Vista Apartment, T.Venkateswarao Mayor Street, Pradeena Eye Hospital, Maruthi Nagar, Vijayawada(Urban), N.T.R.District, A.P., Have changed my name from **MOHAMMAD MALIK to MOHAMMED MALIK c/o. SHAIK MEERA SAHEB (New Name)** Here after my name is know as **MOHAMMED MALIK** for all further purpose as per affidavit dated 20.12.2024 Before Public Notary,Ongole.

**IN THE COURT OF THE HON;BLE PRINCIPAL CIVIL JUDGE (SENIOR DIVISION)AT GUNTUR**
**O.S.No.214/2023**

Between:
Paruchuri Vinay Babu ...Plaintiff
and
Nagamothu Apparao ...Defendant
To
Nagamothu Apparao, S/o. Punnaiah, Hindu, aged about 58 yrs, Business, R/o. D.No.10/154-B4-A1, Rajendra Nagar, State Bank Back Road, Gudivada, Krishna Dt.

పై నెంబరు నందు వాది మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుచుండుట చేత మీకు పేపరు పబ్లికేషన్ ద్వారా నోటీసు జారీ చేయు నిమిత్తం ది.22-01-2025కి వాయిదా వేసినారు. కావున ఆ రోజున ఉదయం 10-30 లకు మీరు స్వయముగా గానీ, వకీలు ద్వారా గాని పై తెల్పిన కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల మీ పై పరోక్షము నందు తీర్మానించబడునని ఇందుమూలముగా మీకు తెలియపర్చుటమైనది.

(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:22-01-2025న

ఇట్లు
**పులి కేశవబాబు, బి.ఎ.బియల్.,**
**పులి నాగవర్ధన బాబు,బి.ఎ.బియల్.,**
**అడ్వకేట్స్**
పామర్రు, కృష్ణాజిల్లా,
సెల్ నెం.**9885588730.**

**మహారాజశ్రీ నందిగామ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**
**Os No 1/2019**

Between:-
Runja Krishna Murthy ....plaintiff
And
1.Saripalli Anitha
2.Nallapu Sunitha
3.Yandrapalli Premkumar
4.Y.Ramadevi ... Defendents
**Defendent.1:-** Saripalli Anitha, W/o saripalli Abraham Hindu, female, housewife, aged about 38 years, D.No.17/6/34/A, khader street, Poornandapeta, Vijayawada, Ntr district.
**Defendent 4:-** Yandrapalli Ramadevi, W/o Benarji, Hindu, female, house wife, aged about 40 years, door no. 63-2-10, Near Ice cream shop,Patamatalanka, Vijayawada, Ntr district.

పై నంబరు దావాలో వాది, ప్రతివాదుల మీద పార్టిషన్ దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో 1,4వ ప్రతి వాదులకు శ్రీ కోర్టు వారి నుండి ఎన్ని మార్లు దావా సమన్లు నిమిత్తము బేటాలు కట్టినను సదరు దావా సమన్లు తీసుకోకుండా కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు పై కోర్టు లో ది. 27.12.2024వ తేదీన ఉదయం గం. 10.30 ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, న్యాయవాది గారి ద్వారా కాని హాజరై ఎట్టి ఆక్షేపణలు ఉన్న యెడల తెలియజేయగల రనియు, లేని యెడల మీకు పరోక్షంగా తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
వాయిదా తేదీ:27-12-2024
సమయం. గం. 10.30.ని.లకు

ఇట్లు
**భండారు శుభారకరావు**
**న్యాయవాది, ఎన్టీఆర్ జిల్లా,**
సెల్ :**9848316059**
నందిగామ
12-12-2024.

**GENERAL NOTICE**
**IN THE COURT OF THE ADDITIONAL SENIOR CIVIL JUDGE TENALI**
**I.P. No. 42 / 2024**

Between
Balabadra Venkateswarlu S/o Late Deva Narayana Murthy, Tenali ... Petitioner / Debtor
And
1. Ramakoti Chinni S/o Nagaiah, Perala
2. Grandhi Sarvesh Kumar Teja S/o Satya Narayana, Ongolu
3. Anna Srinivasa Rao S/o Not Known, Guntur.
4. Kota Venkata Naga Madan Kumar S/o Venkateswara rao, Vijayawada.
5. Burla Venkata Subba Rao S/o Kotaiah, Pittuvaripalem.
6. Bathula Sambasiva Rao S/o Narayana,Chirala.
7. Atina Anjaneyulu S/o Venkateswarlu, Papaya palem.
8. Tavva Suresh Babu S/o T. Kanna Koteswara Rao,Chirala.
9. Nakkala Naga ajaneyulu, S/o Achiyya, Gavinivaripalem.
10. Degala Suribabu S/o Nageswara Rao,Peddapalem.
11. Chintalapudi Siva Subramanyam, Not known, Chirala.
12. G.Venkata Narayana Rao, S/o G. Rama Swami Gupta, Perala.
13. Pittu Venkatrao s/o kotiswara rao,Pittuvaripalem.
14. Tatikonda Yeeswara Venugopala Swamy S/o Venkateswarlu, chirala.
15. Yallanki Omkaram S/o Not known, chirala.
16. Ch.Srinivas Rao S/o Ch. Subba rao, Chirala.
17. Chebrolu Adiseshu S/o Adaiah, Chirala.
18. Gurram Venkata Subba Rao S/o G.Venkateswara Rao, Vijayawada.
19. Pulibandla Srinivsa Rao, Peda Sambaiah Chilakaluripet.
20. Somisetty Satish Kumar S/o Yedukondalu, Guntur.
21. Vijayambica Enterprises Vijayawada C/o Gollapudi, Vijayawada.
22. Poojitha Traders, C/oBhavanipuram,Vijayawada.
23. Maheswari Dall Mill C/o Bhavanipuram, Vijayawada.
24. S.L.S.Traders. C/o Museum road, Vijayawada.
25. Kasula Anjana Kumari W/o Not Known, Vijayawada.
26. D.Konda Reddy S/O D. Venkata Reddy, Vijayawada.
27. Lingamallu Koteswara Rao S/o Venkateswarlu,Perala.
28. G.Venkata Rama Rao S/o G. Mohan Rao Vijayawada.
29. Muvvala Vijay S/o Srinivasa Rao, Vijayawada.
30. Bachanaboyina SubbaRao S/o Peda PothuRaju, Perala.
31. Namburu Venkata Ravi Kumar N.Vara Prasad Rao, Tenali.
32. Chintalapudi Adi Seshu S/o Naga Venkata SubbaRao, Perala.
33. Undavalli Srinivasa Rao S/o Jaganadam Rao, Perala.
34. G.Sambaiah S/ G. Chinna Rayalu, Gavinivari palem.
35. Madupalli NVGK Prasad S/o Lakshmi Narayana Murthi, Agiripalli
36. Chitturi Venkata Subba Rao S/o Bala Koteswara Rao, Vijayawada.
37. Anna Subba Rao S/o G.Subbarao, Vijayawada.
38. Ravuri Deepak, S/o Not known, Vijayawada.
39. Bachu Rama Brahmmamu S/o Not known, Vijayawada.
40. Chandaluri Bhapanaiah & Co C/o Golapudi Vijayawada.
41. Lakshmi Traders C/o Gopalareddy Street, Tenali.
42. Pendyala Subbarao S/o Not known, Tenali.
43. Jakka Krishna S/o Nageswara Rao, Tenali.
44. Karnamarlapudi Mukesh S/o Pedaramudu, Tenali.
45. D.V.L. Ganapathi Rao, S/o Not Known, Tenali.
46. Tunuguntla Jagadeesh S/o Nagendram, Tenali.
47. Bobba Raveendra S/o Not Known, Tenali
48. Desu Keerthi Chandra S/o Samba siva rao, Epuru.
49. Chebrolu Venkata Rama Krishna S/o Venkateswarlu, Tenali.
50. Cholamandalam Fin Corp C/o Santhi Plaza, Vijayawada.
51. Landing Kart Finance C/o Vaishnavi tech Park, Bengaluru.
52. Poonawala Finance C/o Benz Ceircle, Vijayawada.
53. Ashu Finance Ltd C/o Aavishkar Group, Vijayawada.
54. Bajaj Finserv Service Clo Brodipet, Guntur.
... Respondents / Creditors

పై నెంబరు ఐ.పి.లో పిటీషనరు తనను ఇన్సాల్వెంట్ డిక్లేర్ చేయమని కోరుచూ పిటీషను దాఖలు చేయగా, సదరు పిటీషనుపై ఎవరికైనా అభ్యంతరములు వుంటే తెలుపుకోమని శ్రీ కోర్టువారు జనరల్ నోటీసుకు ఆర్డరు వేస్తూ మీ హాజరు నిమిత్తము ది. 6-1-2025వ తేదీకి వాయిదా వేసి యున్నారు. సదరు వాయిదారోజు ఉదయం 10-30 ని॥లకు మీరు స్వయంగా గాని, మీ తరపు న్యాయవాది ద్వారా గాని శ్రీ కోర్టు వారి యెదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల సదరు పిటీషన్ను మీ పరోక్షమున విచారించి, తీర్మానించబడునని యావన్మందికి తెలియచేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో)
వాయిదా :: 6-1-2025

**శ్రీనివాస్ వి.**
**పిటీషనర్ తరపు అడ్వకేట్, తెనాలి**
సెల్ నెం. **9704662630**

# వినియోగదారుల హక్కులు, చట్టాలపై అవగాహన అవసరం : జెసి

ప్రతిజ్ఞ చేస్తున్న జెసి, ఇతర అధికారులు

**ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా)** : ప్రతీ పౌరుడు వినియోగదారుడేనని, వినియోగదారుల హక్కులు, చట్టాలపై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ అన్నారు.జాతీయ వినియోగదారుల దినోత్సవ సందర్భంగా మంగళవారం కలెక్టరేట్లోని పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో జిల్లా పౌర సరఫరాల సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినియోగదారుల అవగాహన కార్యక్రమానికి జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వినియోగదారుల చట్టాలపై ప్రజల్లో అవగాహన పెంచాల్సిన అవసరం అధికారులపై ఉందన్నారు. ప్రతీ పౌరుడు చట్టాలను తెలుసుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. విద్యార్థి దశ నుంచే అవగాహన కల్పించే దిశగా వినియోగదారుల అవగాహన సదస్సులు నిర్వహించి వినియోగ దారుల హక్కులను తెలియజేస్తున్నట్లు చెప్పారు.పాలథిన్ కవర్లు,ప్లాస్టిక్ బాక్స్ ల్లోని తినుబండారాలు, రోడ్లపై బండ్ల వద్ద తయారయ్యే కలుషిత ఆహార పదార్ధాలతో కేన్సర్ వంటి రోగాలు వచ్చే అవకాశం ఉందని జాయింట్ కలెక్టర్ గుర్తుచేశారు. ఇటీవల సైబర్ క్రైం నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయని, ఈ - కామర్స్ మోసాలకు గురికాకుండా వినియోగదారులు జాగ్రత్త వహించాలని సూచించారు. అనంతరం జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా కళాశాల, పాఠశాల స్థాయిలో నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో గెలుపొందిన ప్రథమ, ద్వితీయ, తతీయ బహుమతి విజేతలకు జాయింట్ కలెక్టర్ నగదుతో పాటు ధ్రువీకరణ పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో వినియోగదారుల హక్కులపై అవగాహన కలిగించే గోడపత్రాలను, మేలుకొలుపు పుస్తకాన్ని ఆవిష్కరించారు. తొలుత వివిధ శాఖల ప్రదర్శన స్టాళ్లను తిలకించారు. కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి వి. పార్వతి, గుడివాడ ఆర్డిఓ బాలసుబ్రమణ్యం, లీగల్ మెట్రాలజీ అసిస్టెంట్ కంట్రోలర్ టి. రాజేంద్రప్రసాద్, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ గోపాలకష్ణ, కన్స్యూమర్ వాలంటరీ ఆర్గనైజేషన్ ప్రతినిధి వేము కోటేశ్వరరావు, వినియోగదారులు, విద్యార్థులు, వాలంటరీ ఆర్గనైజేషన్లు తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాశక్తి-గుడివాడ** : స్థానిక అక్కినేని నాగేశ్వరరావు కళాశాలలోని కామర్స్ విభాగం అధ్వర్యంలో జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వినియోగదారుల హక్కులు, నష్ట పరిహారం, ఫిర్యాదులు, హాఫ్లైన్, ఆన్లైన్లో ఏ విధంగా చేయాలి, వస్తువులను కొనుగోలు చేసేటప్పుడు ఏఏ అంశాలు పరిగణలోనికి తీసుకోవాలో అవగాహన నిమిత్తం విద్యార్థులు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వార తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల పాలక వర్గ ప్రెసిడెంట్ యల్.ఆర్.కె.ప్రసాద్, సెక్రటరీ& కరెస్పాండంట్ కె.ఎస్.అప్పారావు, ప్రిన్సిపాల్ డాక్టర్ పి.జె.ఎస్.కుమార్, వైస్ ప్రిన్సిపాల్ బి.ఎస్.ఎస్.పద్మజ, యు.జి. విభాగాధిపతి అక్కల గ్రీష్మ, ఎం.కళ్యాణి పాల్గొన్నారు.

గుడివాడలో అవగాహన కార్యాక్రమంలో పాల్గొన్న దృశ్యం

## మంత్రి కొల్లు రవీంద్ర క్రిస్మస్ శుభాకాంక్షలు

**ప్రజాశక్తి-కలక్టరేట్ (కష్ణా)** : త్యాగానికి నిలువెత్తు నిదర్శనం క్రీస్తు జీవితమని, ఆయన త్యాగాన్ని స్మరించుకుంటూ శాంతి మార్గాన్ని అనుసరించడమే అసలైన క్రిస్మస్ అని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, ఎపి ఎస్ ఆర్ టి సి చైర్మన్ కొనకళ్ళ నారాయణ రావులు పేర్కొన్నారు. క్రిస్మస్ పర్వదినం సందర్భంగా తెలుగు రాష్ట్రాలు సహా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న క్రైస్తవ సోదరులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.ప్రేమ, కరుణ, సేవకు ప్రతీక క్రైస్తవం. ప్రతి ఒక్కరూ ప్రేమతత్వాన్ని పెంపొందించుకోవాలన్నారు. ఈర్ష్యా ద్వేషాలను వీడి అందరి సంతోషాన్ని పండుగగా మార్చుకోవా లన్నారు. **ప్రజాశక్తి-గుడివాడ** : క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని క్రైస్తవ సోదర, సోదరిమనులకు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము శుభాకాంక్షలను శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఏసుప్రభువు బోధనలు శాంతి, ప్రేమ ప్రతి ఒక్కరిపై ఉంటాయన్నారు. కరుణామయుడైన ఏసుప్రభు దీవెనలు అందరిపై ఉంటాయన్నారు. ఈ క్రిస్మస్ అందరికీ సంతోషాన్ని, ప్రశాంతతను అందించాలన్నారు.

## అమిత్ షా క్షమాపణ చెప్పాలి

**ప్రజాశక్తి-ఘంటసాల** : పార్లమెంట్ లో రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్.అంబేద్కర్ ను అవమాన పరిచిన కేంద్ర హెూమ్ మంత్రి అమితాషా క్షమాపణ చెప్పాలని, తన పదవికి రాజీనామా చేయాలని కోరుతూ సిపిఎం ఘంటసాల మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం నిరసన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి మేడంకి వెంకటేశ్వరావు, పార్టీ సీనియర్ నాయకులు వాకా రామచంద్రరావు, బలే రమేష్, కంచర్ల నాగరాజు, కొప్పుల అంజయ్య, పిడిగే ఆదాము, లైలేస్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు నీటిశుద్ధి పరికరం బహూకరణ

**ప్రజాశక్తి-ఘంటసాల** : ఘంటసాల మండల పరిధిలోని ఘంటసాలపాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఒకటో తరగతి చదువుతున్న గోరుముచ్చు కార్తికేయ పుట్టినరోజు సందర్భంగా వారి తల్లిదండ్రులు శివ నాగరాజు, గీతా భవానిలు పాఠశాలకు 15 వేల విలువ గల నీటిశుద్ధి పరికరం బహుకరించారు. ఎంఇ ఓ శివశంకరరావు, పాఠశాల ఉపాధ్యాయులు రావి రాజశేఖర్, శ్రీహరి పాల్గొన్నారు.

నీటిశుద్ధి పరికరం అందిస్తున్న దృశ్యం

# పలుచోట్ల రెవెన్యూ సదస్సులు

మొవ్వ మండలంలో మాట్లాడుతున్న డిఆర్ఒ చంద్రశేఖరరావు

ఉయ్యూరు మండలంలో మాట్లాడుతున్న తహసీల్దార్

**ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా)** : భూ సమస్యల శాశ్వత పరిష్కారానికే ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు నిర్వహి స్తుందని డిఆర్ఓ కె చంద్రశేఖరరావు అన్నారు. మంగళవారం పామర్రు నియోజకవర్గం మొవ్వ మండలం పెదముత్తేవి గ్రామంలో రెవిన్యూ సదస్సు నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా కష్ణాజిల్లా రెవెన్యూ అధికారి కె చంద్రశేఖర్ రావు హాజరై గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడుతూ జనవరి 8వ తేదీ వరకు గ్రామ రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నామన్నారు. గ్రామంలో భూమి సమస్యలు, పొలానికి సంభందించిన పాస్ పుస్తకాలు, భూమికి సంబంధించిన ఏదైనా ఇబ్బందులు, లేదా మీ పొలం మీ పేరు మీద ఉందా లేదా అని ఏమైనా సందేహాలు ఉంటే రెవెన్యూ సదస్సును ఉపయోగించుకుని పరిష్కారం పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మొవ్వ మండలం తహసీల్దార్ మస్తాన్, నోడల్ అధికారి విజయవర్ధన్ రావు, ఆర్ఐలు, సర్వేయర్, విఆర్ఓలు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఉయ్యూరు** : భూసంబంధిత, ఇతర సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకుని సమస్యలు పరిష్కరించుకోవాలని తహసీల్దార్ ఎం.సురేష్‌కుమార్ అన్నారు. చినఓగిరాల గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద మంగళవారం రెవెన్యూ సదస్సునిర్వహించి ప్రజలనుంచి 6 అర్జీలు స్వీకరించారు. సర్పంచ్ యెనిగళ్ల శిరీష, టీడీపీ నాయకులు కుటుంబరావు, యార్లగడ్డ సాయి, ఆర్ ఐ యతేంద్రియులు, సర్వేయర్ సుధాకర్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-కంకిపాడు** : పెనమలూరు మండలం గోసాల గ్రామ పంచాయతీ వద్ద నిర్వహించిన రెవెన్యూ సదస్సులో తహసీల్దార్‌కు కాలవకట్లపై ఉన్న స్థలాలను ఆక్రమించు కుంటున్న వారిపై చర్యలు తీసుకోవాలని పోలవరపు రవి, ఆసిఫ్ భాష, కోటేశ్వరరావు వినతిపత్రం అందించారు. గోసాల గ్రామ శివారు వైకుంఠపురంలో కాలవ కట్టపైన నాలుగు నెలల క్రితం కంకిపాడుకు చెందిన వారు ప్రోక్లైన్తో సదును చేసి ఆక్రమించుకుంటున్నారని అప్పటి తాసిల్దార్‌కి ఫిర్యాదు చేయగా ఆయన హెచ్చరించా రన్నారు. కానీ మళ్లీ వారం రోజుల క్రితం అదే స్థలంలో ఒక రేకులషెడ్ నిర్మించారని, ఈ విధంగా కాలువ కట్టలను ఆక్రమించుకొనుచున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

పులిగడ్డ ఆక్విడేట్ సమీపంలో ఇసుక తవ్విన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్

## ఇసుక తవ్వకాలు చేపడితే చర్యలు : ఎంఎల్ఎ

**ప్రజాశక్తి-అవనిగడ్డ** : పులిగడ్డ అక్విడక్టు పరిధిలో ఇసుక తవ్వకాలు చేస్తే సహించేది లేదని అవనిగడ్డ ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్ హెచ్చరించారు .మంగళవారం అక్రమ ఇసుక తవ్వకాలు జరిగిన ప్రదేశాన్ని అధికారులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. వాల్టా చట్టం ప్రకారం సాగునీటి కట్టడాలకు 500 మీటర్ల లోపు ఇసుక తవ్వకాలు జరపరాదని ఉంటే 100 మీటర్లలో తవ్వకాలు జరుగుతుంటే చర్యలు చేపట్టకపోవడం పట్ల అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అనుమతులు లేకుండా తవ్వకాలు జరుగుతుంటే చర్యలు చేపట్టకపోవడం ఏమిటని ప్రశ్నించారు. ఇకముందు ఇలా జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ నేపథ్యంలో సంబంధిత అధికారులు అందరూ బాధ్యతగా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంటా తాసిల్దార్ కే నాగమల్లేశ్వరరావు, ఎస్సై కే శ్రీనివాస్, ఇరిగేషన్ శాఖ డిఈఈ పులిగడ్డ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

## వ్యాసరచన పోటీల్లో అర్చనకు మొదటి స్థానం

విద్యార్థినికి బహుమతి అందిస్తున్న మంత్రి నాదెండ్ల మనోహర్

**ప్రజాశక్తి-కోడూరు** : కోడూరు మండల పరిధిలోని లింగారెడ్డి పాలెం జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థిని కడవకొల్లు అర్చనకు వ్యాస రచన పోటీలలో రాష్ట్రస్థాయి మొదటి బహుమతి వచ్చినట్లు పాఠశాల ప్రధానం ఉపాధ్యాయురాలు కోడూరు నాగరత్నకుమారి తెలిపారు. మంగళవారం జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రం నిర్వహించిన వినియోగదారుల న్యాయ పాలనకు వర్చువల్ విచారణలు, డిజిటల్ సౌలభ్యం అనే టాపిక్ మీద వ్యాసరచనలో రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానం లభించిందన్నారు. రాష్ట్ర పౌర సరపరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ చేతులు మీదగా ప్రథమ బహుమతి రూ 7000 అందించారన్నారు.

## పారిశుధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ

**ప్రజాశక్తి-అవనిగడ్డ** : అవనిగడ్డలోని పారిశుధ్య కార్మికులకు క్రిస్మస్ న్యూ ఇయర్ సందర్భంగా ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్ చేతుల మీదుగా నూతన వస్త్రాలు పంచాయతీ కార్యాలయం వద్ద కార్మికులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పారిశుధ్య కార్మికుల సేవలు అభినందనీయం అన్నారు. ఈ సందర్భంగా 70 మంది పారిశుద్ధ కార్మికులకు వస్త్రాలను బహూ కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎం మరియాదేవి, ఈవోపీఆర్డి ఏ అరుణకుమారి, గ్రామ సర్పంచ్ గో రుముచ్చు ఉమా, కార్యదర్శి అనిత, పంచాయతీ పాలకవర్గ సభ్యులు సిబ్బంది పాల్గొన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న స్వరూపరాణి

## జీసెల్ పెలికోకు సంఘీభావంగా సదస్సు

**విజయవాడ :** మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో ప్రపంచాన్ని ముఖ్యంగా కుటుంబ వ్యవస్థను కుదుపు కుదిపిన జీసెల్ పెలికో కేసు తీర్పు కనువిప్పు కావాలని ఎంబివికె కమిటీ సభ్యురాలు కె.స్వరూపరాణ అన్నారు. ఈ సదస్సుకు పి.విజయ అధ్యక్షత వహించారు. స్వరూపరాణి మాట్లాడుతూ జీసెల్ పెలికో నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అత్యాచారం జరగగానే సమాజంలో బాధితులను కామెంట్ చేస్తూ బాధితురాలినే అనేక విమర్శలు చేస్తారన్నారు. పోలీసులు, రాజకీయ వ్యవస్థ, న్యాయ వ్యవస్థల పలుకుబడితో ముద్దాయిలను కాపాడే ప్రయత్నం చేస్తారని, జీసెల్ పెలికో తనకు కుటుంబంలోనే జరిగిన అమానుషాన్ని ప్రపంచానికి చాటిచెప్పిందన్నారు. ఆమె 72 ఏళ్ళ వయసులో చేసిన పోరాటానికి సంపూర్ణ మద్దతు ఇస్తున్నామన్నారు. 2024 సెప్టెంబర్ 2న దక్షిణ ఫ్రాన్స్‌లోని ప్రావిన్స్ కోర్టులో 72 ఏళ్ళ జీసెల్ పెలికో లైంగిక హింసకు వ్యతిరేకంగా తన భర్త డొమినిక్ జరిపిన అకృత్యం, అమానుషం కోర్టులో వెల్లడించిందన్నారు. 19 డిసెంబర్ 2024న కోర్టులో డొమినిక్కి 20 సంవత్సరాలు మరో 50 మందికి 3నుండి 15 సంవత్సరాలు శిక్ష పడిందని గుర్తు చేశారు. ఇలాంటి విషయాలపై బిగ్గరగా మాట్లాడాలని మహిళలకు పిలుపునిచ్చారు.

ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

## వినియోగదారుల దినోత్సవం

**ప్రజాశక్తి - వన్‌టౌన్ :** జాతీయ వినియోగదారుల దినోత్సవం విద్యాధరపురంలోని దళవాయి సుబ్బరామయ్య నగర పాలక సంస్థ ఉన్నత పాఠశాలలో మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల తాత్కాలిక ప్రధానోపాధ్యాయులు సిహెచ్‌విఎస్‌వి ప్రసాద్, ఉపాధ్యాయ సిబ్బంది జె.భానుప్రకాష్, ఎం.విజయలక్ష్మి, ఎం.శారద, విద్యార్థులు పాల్గొని వినియోగదారుల ప్రతిజ్ఞ చేశారు. వినియోగదారునిగా మనకు హక్కులు బాధ్యతలుఉంటాయని, హక్కులతో పాటు బాధ్యతలను కూడా తెలుసుకొని మనకు అన్యాయం జరిగినప్పుడు వినియోగదారుల ఫోరం ద్వారా మనం న్యాయం పొందవచ్చని తాత్కాలిక ప్రధానోపాధ్యాయులు సిహెచ్‌విఎస్‌వి ప్రసాద్ అన్నారు. మనం కొన్న ప్రతి వస్తువుకు రసీదు తీసుకోవడం దానిని జాగ్రత్త పరుచుకోవడం దాని ద్వారా అవసరమైనప్పుడు మనకు రావలసిన పరిహారాన్ని పొందవచ్చన్నారు. మోసపోయాక బాధపడే కన్నా ముందే మేలుకొని జాగ్రత్తపడి ఆ నేరాల బారిన పడకుండా మన ఇంట్లో అందరికీ అవగాహన కల్పించాలన్నారు, పాఠశాల ఉపాధ్యాయులు జె.భాను ప్రకాష్ మాట్లాడుతూ వినియోగదారునిగా మనం హక్కుల కోసమే కాకుండా మన బాధ్యతల గురించి కూడా తెలుసుకొని బాధ్యతాయుతమైన వినియోగదారునిగా మసులుకోవాలన్నారు. వినియోగదారుల చట్టాల గురించి, హక్కుల గురించి, బాధ్యతల గురించి తెలుసుకోవాలన్నారు.

## లోధా జీనియస్ నూతన ప్రోగ్రాం

**ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ :** లోదా ఫౌండేషన్ ప్రధాన విద్యాసంబంధ కారక్రమం, లోధా జీనియస్ ప్రోగ్రాం, అశోక విశ్వవిద్యాలయంతో భాగస్వామ్యం కలుపుకొని పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు లోధా జీనియస్ ఇంఛార్జి అభిషేక్ లోధా తెలిపారు.. నగరంలోని ఓ హోటల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. లోధా ఫౌండేషన్ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు, విద్యా కార్యక్రమాల్లో చేరటానికి తరగతులు 9, 12' నుండి ప్రతిభావంతులను ఆహ్వానిస్తోందని తెలిపారు. ఈ దరఖాస్తు విండో జనవరి 15, 2025 వరకు తెరువబడి ఉంటుందన్నారు. లోధా ఫౌండేషన్ ద్వారా వివరాలు తెలసుకోవచ్చన్నారు.

# ప్రజలు లేకుండానే రెవెన్యూ సదస్సు

**విజయవాడ :** రెండో డివిజన్ గుణదల మాచవరం ప్రాంతాల్లో ప్రజలు లేకుండానే కేవలం అధికారులతోనే రెవెన్యూ సదస్సు నిర్వహించారు. గుణదల, మాచవరం ప్రాంతాలకు సంబంధించిన రెండో డివిజన్ రెవెన్యూ సదస్సు మాచవరం యారో వారి వీధిలోని అంబేద్కర్ భవన్లో జరిగింది. ఈ సదస్సులో రెండో డివిజన్ కార్పొరేటర్ అంబటిపూడి నిర్మల కుమారి సదస్సులో లేకుండానే సదస్సు నిర్వహించారు. ప్రజలకు సమాచారం తెలియజేయకుండా గుట్టుచప్పుడు కాకుండా సదస్సు జరుగుతుందని తెలుసుకున్న ప్రజలు స్థానిక టిడిపి నాయకులను అడిగారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అధికార పార్టీ కార్యకర్తలతో సదస్సు మమా అనిపించారు. సిపిఎంగా కాంగ్రెస్, టిడిపి, వైసిపి ప్రభుత్వాలు ఎవరు అధికారంలో ఉంటే ఆ ప్రభుత్వం అధికారులతో హడావుడిచేసి కొండ ప్రాంతంలో పట్టాలిస్తామని ప్రచారం చేయడం ఆనవాతీగా మారింది. ప్రజలు రిజిస్ట్రేషన్ పట్టాలు కోరుతుంటే ప్రతిసారి 'బీ'ఫారం పట్టాలిచ్చి చేతులు దులుపుకుంటున్నారు. ఈ పట్టాలవల్ల ప్రజలకు ఏప్రయోజనం లేదని సిపిఎం నాయుకులు నిలదీశారు. వైసిపి జగన్ ప్రభుత్వం ఎన్నికల ముందు హడావుడిగా ఇచ్చిన ఇళ్ల పట్టాలు బ్యాంకుల వద్దకు తీసుకెళ్లి

ఎంఎల్‌ఎతో మాట్లాడుతన్న నటరాజ్

ఇళ్లు అభివృద్ధి పరచుకోను పట్టాలు హామీగా పెట్టుకుని అప్పు ఇవ్వమంటే, ఈ పట్టాలపై బ్యాంకు అప్పులు ఇవ్వటం కుదరదని బ్యాంకు వారు చెప్పటంతో ప్రజలు నిరాశకు గురయ్యారు. ప్రజలకు ప్రతిసారి ఇదే జరుగుతుంది. ఈ విషయాన్ని ఎంఎల్‌ఎ రామ్మోహన్‌రావు, తహశీల్దారు రోహిణి దేవి దృష్టికి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జి.నటరాజు, తూర్పు సిటీ నాయకులు పటమట మురహరి, స్టాలిన్, క్రాంతికుమార్ తీసుకొచ్చారు. సదస్సులో స్థానిక పెద్దలు గుడిసె అమృతరావు, యారం మనోజు, కొసనం కోటేశ్వరరావు, కనపర్తి మురళి, కె.వి.కోటేశ్వరరావు తదితరులు అర్జీలు ఇచ్చి ఎమ్మెల్యే, అధికారులతో మాట్లాడారు.

## పోలీస్ స్టేషన్‌లో తనిఖీ

**ప్రజాశక్తి - నందిగామ :** నందిగామ పోలీస్ స్టేషన్ లో మంగళవారం ఏసీపీ తిలక్ వార్షిక తనిఖీ నిర్వహించారు. సీఐ వైవిఎల్ నాయుడు పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. సీఐను, స్టేషన్ సిబ్బందిని అభినందించారు. ఈ సందర్భంగా ఏసీబీ తిలక్ మాట్లాడుతూ వార్షిక తనిఖీల్లో భాగంగా నందిగామ పోలీస్ స్టేషన్‌లో రికార్డులు పరిశీలించానని తెలిపారు. కేసుల వివరాలు వెరిఫై చేశామని పెండింగ్ లో ఉన్న కేసులను వెంటనే పూర్తి చేయాలని సిఐకు ఆదేశాలు జారీ చేశారు. సీఐ వైవిఎల్ నాయుడు పనితీరు బాగుందని ఏసీపీ తెలిపారు. ప్రజలందరూ సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండి మోసపోకుండా ఉండాలని ప్రజలు ఏదైనా ఇబ్బంది కలిగి పోలీస్ స్టేషన్‌కి వస్తే త్వరితగతిన సానుకూలంగా స్పందించి చట్టపరమైన చర్యలు వెంటనే తీసుకోవాలని సీఐకు ఆదేశాలు జారీ చేశారు.

## యాత్రికులకు లోపం లేకుండా చూడాలి

**ప్రజాశక్తి - విజయవాడ :** భవాని దీక్ష విరమణ కోసం వచ్చే అమ్మవారి భక్తులకు ఎటువంటి లోపం లేకుండా చూసుకోవాలని నగర కమిషనర్ ధ్యాన చంద్ర అన్నారు. దుర్గగుడి దిగువన, పరిసర ప్రాంతాల్లోని ఏర్పాట్లను మంగళవారం పరిశీలించిన కమిషనర్ మాట్లాడారు. భవానీ దీక్షల విరమణ సందర్భంగా యాత్రికులకు తాగునీటి సరఫరాలో ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఇప్పటివరకు 6,50,000 బాటిళ్లను 6,30,000 వాటర్ ప్యాకెట్లను పంపిణీ చేశారని తెలిపారు. ముఖ్యంగా 42 వాహనాలతో, 1400 పారిశుధ్య కార్మికులతో ఎప్పటికప్పుడు పారిశుధ్య నిర్వహణ చేసుకుంటూ ప్రతిరోజు 100 టన్నుల వ్యర్థాలను తలకిస్తున్నారని ప్రత్యేకించి భవాని దీక్ష విరమణ దుస్తుల వ్యర్థాలు ఇప్పటివరకు 40 టన్నులు తీశారని తెలిపారు. ఆరు ప్రదేశాల్లో ఉచిత చెప్పులు, సామాన్లు భద్రపరిచే క్రమంలో క్లాక్ రూమ్‌లలో యాత్రికులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకుంటున్నామని, 15 ప్రాంతాల్లో 200 మొబైల్ టాయిలెట్ల ద్వారా భవానీలకు మరుగుదొడ్ల సౌకర్యం కల్పిస్తున్నారని, నిత్యం తాగునీటి సరఫరా ఎప్పటికప్పుడు కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా ప్రతి గంటకు నివేదికను సేకరిస్తూ స్టాక్‌లను నింపుకుంటున్నారని తెలిపారు.

## కరెంటు చార్జీలు, స్మార్ట్ మీటర్ల ఏర్పాటు ఆపాలని ఐద్వా నిరసన

**ప్రజాశక్తి- వన్‌టౌన్ :** భారీగా పెంచిన కరెంటు చార్జీలను రద్దుచేసి, స్మార్ట్ మీటర్ల బిగింపును వెంటనే ఆపాలని ఐద్వా పశ్చిమ నగర కార్యదర్శి, మాజీ కార్పొరేటర్ గాదె ఆదిలక్ష్మి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వన్‌టౌన్ 50వ డివిజన్ గొల్లపాలెం గట్టు క్వారీలో మంగళవారం నిరసన కార్యక్రమం నిరర్వహించారు. నిరసన కార్యక్రమంలో గాదె ఆదిలక్ష్మి పాల్గొని మాట్లాడుతూ గత ప్రభుత్వం కరెంటు చార్జీలు పెంచినప్పుడు ప్రతిపక్షంలో ఉన్న టిడిపి నాయకులు కరెంటు చార్జీలు పెంచమని, స్మార్ట్ మీటర్ల బిగింపుని అడ్డుకుంటామని ప్రజలకు హామీ ఇచ్చారని తెలిపారు. కానీ నేడు అధికారంలోకి వచ్చిన తర్వాత రెట్టింపు కరెంటు బిల్లులు పెంచి ప్రజలపైన కూటమి ప్రభుత్వం భారాన్ని మోపారని ఆవేదన వ్యక్తం చేశారు. స్మార్ట్ మీటర్ల బిగింపుకు సిద్ధమై కమర్షియల్ ప్రాంతాల్లో మీటర్లను బిగిస్తూ మరింత కరెంటు చార్జీలు పెంచే ప్రభుత్వ విధానాన్ని తప్పుపట్టారు. ఈ పద్ధతితో

సిరసన తెలుపుతున్న గాదె ఆదిలక్ష్మి, స్థానిక మహిళలు

కార్పొరేట్ కంపెనీలకు లాభాలు చేకూర్చటాన్ని వ్యతిరేకించారు. ఇచ్చిన మాట నిలబెట్టుకుని, ప్రజల పక్షాన ఆలోచించి రెట్టింపు పెంచిన కరెంటు చార్జీలను వెంటనే తగ్గించాలని, స్మార్ట్ మీటర్ల బిగింపును ఆపాలని, అదానితో కుదుర్చుకున్న అన్ని ఒప్పందాలను రద్దు చేసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు ఇవి నారాయణ, స్థానిక ప్రజలు హాజరయ్యారు.

మాట్లాడుతున్న ఎం.మమతా కుమారి

## పరిశోధన రంగంలో నానో టెక్నాలజీ కీలకపాత్ర

**ప్రజాశక్తి - వన్‌టౌన్ :** రాబోయే రోజుల్లో గ్లోబల్ సవాళ్ళను ఎదుర్కోవడం, పరిశోధన రంగం తదితర అంశాల్లో నానో టెక్నాలజీ కీలకపాత్ర పోషిస్తుందని యోగి వేమన విశ్వవిద్యాలయం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం.మమతా కుమారి అన్నారు. 'స్థిరత్వంలో నానో టెక్నాలజీ పాత్ర' అనే అంశంపై ఫిజిక్స్ అండ్ ఎలక్ట్రానిక్స్ విభాగం ఆధ్వర్యాన కెబిఎన్ కళాశాలలో అతిథి ఉపన్యాస కార్యక్రమం మంగళవారం జరిగిం ది. ముఖ్యవక్తగా మమతాకుమారి మాట్లాడుతూ ఆధునిక ప్రపంచం ఎదుర్కొంటున్న ఎన్నో సవాళ్ళకు నానో టెక్నాలజీ పరిష్కారాలు చూపిస్తుందన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి మాట్లాడుతూ ఆధునాతన సాంకేతిక పరిశోధనల పట్ల విద్యార్థులు ఎప్పటికప్పుడు అవగాహన పొందుతూ, తమ పరిజ్ఞానాన్ని పెంచు కోవాలని సూచిం చారు. ఫిజిక్స్ అండ్ ఎలక్ట్రానిక్స్ విభాగాధిపతి ఉదయ్ కుమార్ కార్యక్ర మాన్ని నిర్వహించారు. హిందూ హైస్కూల్స్ కమిటీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీ సర్ డాక్టర్ వి.నారాయణరావు, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎం. వెంక టేశ్వరరావు,పి.ఎల్.రమేశ్, అధ్యాపకులు ఎ.ప్రకాష్, బి.శృతి పాల్గొన్నారు.

## మట్టి ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం

**ప్రజాశక్తి - వన్‌టౌన్ :** 50వ డివిజన్‌లోని గొల్లపాలెం గట్టు పరిధిలో అనారోగ్యంతో మరణించిన పట్నాల మల్లీశ్వరి (41) కుటుంబానికి ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆర్థిక సాయం అందించారు. పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు యలమంచిలి సత్యనారాయణ (సుజన చౌదరి) ఆదేశాలతో ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బంది, కూటమి నాయకులతో కలిసి మంగళవారం వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు.

# ఇండోర్ స్టేడియం నిర్మాణానికి కృషి : ఎంపి చిన్ని

**ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ :** కేంద్ర ప్రభుత్వం సహకారంతో శిథిలావస్థలో వున్న క్రిషి బాయ్స్ స్పోర్ట్స్ హాస్టల్ స్థానంలో అత్యాధునిక ఇండోర్ స్టేడియం నిర్మాణానికి కృషి చేస్తానని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ అన్నారు. తూర్పు నియోజకవర్గం పరిధిలో 4వ డివిజన్‌లోని వెటర్నరీ కాలనీలో గత కొంతకాలం నిరుపయోగం వుండి, శిథిలావస్థకు చేరిన క్రిషి బాయ్స్ స్పోర్ట్స్ హాస్టల్‌ను కార్పొరేటర్ జాస్తి సాంబశివరావు ఆధ్వర్యంలో ఎంపి కేశినేని శివనాథ్ మంగళవారం సందర్శించారు. గత కొన్నేళ్లుగా హాస్టల్ బిల్డింగ్ ఖాళీ వుండి అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిందని, శిథిలావస్థకు చేరిన ఈ బిల్డింగ్ ఎప్పుడు కూలిపోతుందో తెలియని పరిస్థితి ఏర్పడిందని కార్పొరేటర్ జాస్తి సాంబశివరావు వివరించారు. ఈ హాస్టల్ స్థానంలో కాలనీవాసులతో పాటు ప్రజలందరికీ ఉపయోగపడేలా ఇండోర్ స్టేడియం నిర్మించాలని వెటర్నరీ కాలనీవాసులు ఎంపి కేశినేని శివనాథ్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఎంపి కేశినేని శివనాథ్ సానుకూలంగా స్పందించారు. కేంద్రంతో మాట్లాడి స్టేడియం నిర్మాణానికి కృషి చేస్తానన్నారు. వెటర్నరీ కాలనీలో కమ్యూనిటీ హాల్ దగ్గర సెల్ టవర్ నిర్మించిన బి.ఎస్.ఎన్.ఎల్ కాలనీకి నామమాత్రపు అద్దె కూడా చెల్లించటం లేదని తెలపగా, బి.ఎస్.ఎన్.ఎల్ జి.ఎమ్ తో మాట్లాడతానని ఎంపి కేశినేని శివనాథ్ చెప్పారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ సిపి ప్రసాద్, కాలనీవాసులు నల్లూరి సుబ్బారావు, జాస్తి కష్ణారావు, పొలసాని కృష్ణ, తుమ్మల కృష్ణారావు, యెర్నేనేని వేదవ్యాస్ పాల్గొన్నారు.

# ఆరోగ్య కేంద్రం కొత్త భవనం నిర్మించరూ..

ఆరోగ్య ఉపకేంద్రం కట్టాల్సిన స్థలం

**ప్రజలకు సేవలందించే ఆరోగ్య ఉపకేంద్రం శిథిలావస్థకు చేరగా కూల్చివేశారు. ఏళ్లు గడుస్తున్నా పట్టించుకునే వారే లేరని జనాలు అంటున్నారు. గ్రామంలో ప్రాథమిక వైద్య సేవలు అందించేందుకు సిబ్బంది ఉన్నా కూర్చునేందుకు గూడు లేదు. వీరికి వసతి లేక అక్కడక్కడ ఉంటూ ప్రజలకు వైద్యసేవలు అందిస్తున్నారు. మందులు, వ్యాక్సిన్లు భద్రపరుచుకునేందుకు సరైన వసతి కరువై ఇబ్బందులు పడుతున్నారు. ఇది మండలంలోని కేసరపల్లి ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం పరిస్థితి.**

- సిబ్బంది ఉన్నా భవనం లేక ఇబ్బందులు
- వసతి కరువై వైద్య సేవలకు ఆటంకం
- ఆక్రమణకు గురవుతున్న స్థలం
- పట్టించుకోని అధికారులు

**ప్రజాశక్తి-గన్నవరం**

మండలంలోని కేసరపల్లి ఆరోగ్య ఉప కేంద్రాన్ని సుమారు మూడు దశాబ్దాల క్రితం ఏర్పాటు చేశారు. గ్రామంలో రోడ్డు వెంబడి 24 సెంట్ల స్థలంలో ఆరోగ్య ఉపకేంద్రం ఏర్పాటు చేసేందుకు అప్పటి ఎమ్మెల్యే మూల్పూరి బాలకష్ణారావు చర్యలు తీసుకున్నారు. అప్పటి నుంచి గ్రామంలోని ప్రజలకు నలుగురు ఏఎన్ఎంలు ఒక హెల్త్ అసిస్టెంట్ వైద్య సేవలందిస్తూ రాగా ఇప్పుడు ఇద్దరు ఏఎన్ఎంలు, ఇద్దరు ఎంఎల్‌హెచ్పీలు పదిమంది ఆశా వర్కర్లు ఉన్నారు. గత 15 ఏళ్ల క్రితం ఈ భవనం శిదిలావస్థకు చేరింది. అందులోనే కొన్నాళ్లు వైద్య సేవలందించారు. శ్లాబు, గోడలు పెచ్చులు ఊడి పడిపోవటంతో భయాందోళన చెంది వైద్య సిబ్బంది ఖాళీ చేయించి పడేశారు. అప్పటి నుంచి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాలు, మహిళా మండలి భవనంలో వైద్యసేవలు గ్రామస్తులకు అందిస్తున్నారు. స్థలం ఆర్అండ్‌బి పేరున ఉండటం వలన నిధులు మంజూరు కావటం లేదని గతంలో వైద్య శాఖ అధికారులు చెప్పారు. స్థలాన్ని వైద్యశాఖకు రిజిస్ట్రేషన్ చేసిన చర్యలు లేవు. దీంతో ఎంఎల్ హెచ్పీలు సొంతంగా రూములు అద్దెకు తీసుకుని వైద్య సేవలందిస్తున్నారు. రోగులకు 24 రకాల వైద్య పరీక్షలు చేయాల్సి ఉంది. పరీక్షల్లో తేలిన రోగాలకు మందులు కూడా ఇవ్వాల్సి ఉన్నా చాలీచాలని గదుల్లో వచ్చిన రోగులకు సేవలందిస్తూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

**ఆక్రమణకు గురవుతున్న స్థలం**

24 సెంట్లు ఉన్న స్థలం వైద్య సిబ్బంది ఖాళీ చేసి వెళ్లటంతో 8 సెంట్లు ఆక్రమణలకు గురైందని గ్రామస్థులు చెబుతున్నారు. అదికారులకు ఫిర్యాదు. చేసినా స్పందించలేదని ఇలానే ఉంటే ఉన్నది కూడా ఆక్రమణలకు గురయ్యే అవకాశం ఉందటున్నారు. ఆక్రమణకు గురైన స్థలాన్ని స్వాధీన పరుచుకుని వైద్య శాఖకు అప్పగించాలని ప్రభుత్వం ఈ స్థలంలోనే నూతన భవనం నిర్మించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

జంపాన సాయి శ్రీవల్లిని సత్కరిస్తున్న దృశ్యం

## జాతీయస్థాయిలో సత్తాచాటిన శ్రీవల్లికి సత్కారం

**ప్రజాశక్తి-ఉయ్యూరు** : కుంగ్ ఫూ జాతీయ స్థాయి పోటీల్లో విశేష ప్రతిభ కనపరచి బంగారు పతకం సాధించిన జంపాన సాయి శ్రీవల్లిని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు నేరెళ్ల తేజ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సత్కరించారు. శ్రీవిశ్వశాంతి స్కూల్కు చెందిన సాయి శ్రీవల్లి న్యూఢిల్లీ ఇందిరాగాంధీ స్టేడియంలో జాతీయ తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇటీవల ని ర్వహించిన జాతీయ తైక్వాండో చాంపియన్ షిప్ పోటీలు 50 కేజీల విభాగంలో పాల్గొని బంగారు పతకం సాధించింది. ఈసందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ కె. పద్మజ ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు తేజ శ్రీవల్లిని సత్కరించి శు భాకాంక్షలు తెలిపారు. కార్యదర్శి రాంబాబు, ట్రెజరర్ దినవహి ప్రసాద్, హాసన్ అహ్మ ద్, జేడి లక్ష్మీనారాయణ ఫౌండేషన్ తరపున అనగాని రామ్ ప్రసాద్ శ్రీవల్లిని సత్కరించారు.

# విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత

**ప్రజాశక్తి-కోడూరు** : కోడూరులోని జిల్లా పరిషత్ హైస్కూల్ పదో తరగతి చదివే విద్యార్థులకు లయన్స్ క్లబ్ అఫ్ కోడూరు దివిసీమ చైర్మన్ పూతబోయన సీతారత్న సాయి బాబు ఆర్థిక సహాయంతో స్టడీ మెటీరియల్‌ని అందజేశారు. పాఠశాలలో మొదటి సంవత్సరం పదో తరగతి పరీక్షలు రాస్తున్న సందర్భంగా స్టడీ మెటీరియల్ ను అందించినట్లు సాయిబాబు తెలిపారు. ఈ సందర్భంగా సాయిబాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా సామాజిక సేవను అలవర్చుకోవాలని అన్నారు. పాఠశాల ప్రధానోపా ధ్యాయు రాలు వై సుధారాణి మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులకు సాయిబాబు అందించిన స్టడీ మెటీరియల్ విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ మెంబెర్ కోట రాంబాబు, పాఠశాల ఉపాధ్యాయులు ఊర దాన వెంకట నాగేంద్ర, మురళీమోహన్ తదితరులు పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ అందజేస్తున్న దృశ్యం

# పిల్లల్లో క్రీడల పట్ల ఆసక్తి పెంచాలి

**ప్రజాశక్తి-గన్నవరం** : పిల్లల్లో క్రీడల పట్ల ఆసక్తి పెంచాలని కృష్ణ చిల్డ్రన్స్ క్లబ్ ఆర్గనైజర్ కీర్తి అన్నారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా చిల్డ్రన్స్ క్లబ్, కెవిపిఎస్ ఆధ్వర్యంలో గన్నవరం దళిత వాడలో పిల్లలకు పాటల పోటీలు మంగళవారం నిర్వహించారు. కీర్తి మాట్లా డుతూ పండుగల సందర్భంగా పిల్లలకు పాటల పోటీలు నిర్వహించి వారిలో క్రీడాశక్తిని వెలికితీస్తున్నట్లు చెప్పారు. మగ పిల్లలతోపాటు ఆడపిల్లల్లోనూ ఆటల ఎడల ఆసక్తిని పెంపొందిస్తున్నట్లు వివరించారు. చదువుతోపాటు ఆటపాటల్లో రాణిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. రన్నింగ్, లెమన్ స్పూన్, మ్యూజికల్ చైర్స్, కుంటుండు పోటీల్లో పిల్లలు ఎంతో ఉత్సాహంగా హాజరయ్యారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు క్రిస్మస్ రోజున బహుమతులు అందజేస్తారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ నాయకులు మల్లంపల్లి ఆంజనేయులు, మిరప నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఆటలు ఆడుతున్న పిల్లలు

# కూచిపూడి పతాక స్వర్ణోత్సవాల ఏర్పాట్లపై సమీక్ష

స్వర్ణోత్సవాల ఏర్పాట్లపై సూచనలు చేస్తున్న కలెక్టర్ డికె బాలాజీ

**ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా)** : ప్రసిద్ధి నాట్య క్షేత్రమైన కూచిపూడిలో నిర్వహించనున్న కూచిపూడి పతాక స్వర్ణోత్సవాలను శాఖల సమన్వయంతో విజయ వంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. ఈనెల 27 నుండి 29 వరకు మూడు రోజులు పాటు కృష్ణా జిల్లా మొవ్వ మండలం కూచిపూడి లో నిర్వహించనున్న కూచిపూడి పతాక స్వర్ణోత్సవాలకు చేయవలసిన ఏర్పాట్లపై మంగళవారం కూచిపూడిలో జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కూచిపూడి సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాలనే లక్ష్యంతో ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. కూచిపూడి హెరిటేజ్ ఆర్ట్స్ సొసైటీ, మినిస్ట్రీ ఆఫ్ కల్చర్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, ఏపీ స్టేట్ క్రియేటివిటీ అండ్ కల్చర్ కమిషన్, పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ సంయుక్త ఆధ్వర్యంలో ఉత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమాలు సందర్భంగా ప్రదర్శనలు ఇచ్చేందుకు దేశ విదేశాల నుంచి ముఖ్యంగా రష్యా, కెనడా, అమెరికా, జపాన్, జర్మనీ నుండి కళాకారులు తరలి రాను న్నారన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ కె చంద్రశేఖర రావు, జడ్పీ సీఈవో కన్నమ నాయుడు, నేషనల్ కౌన్సిల్ ఆఫ్ రీచర్చ అండ్ ట్రైనింగ్ సెంటర్ ( ఎన్సీఈఆర్టీ) సీఈవో డా. తాడేపల్లి , జిల్లా పర్యాటకశాఖ అధికారి రామ లక్ష్మణ్, కూచిపూడి హెరిటేజ్ ఆర్ట్స్ సొసైటీ ఉత్సవ కమిటీ కన్వీనర్, ప్రవాస భారతీయుడు డా.వేదాంతం వెంకటనాగచలపతిరావు పాల్గొన్నారు.

## పర్యావరణహితంగా మహాసభలు నిర్వహించడం అభినందనీయం

**ప్రజాశక్తి-చల్లపల్లి** : పర్యావరణహితంగా సిపిఎం కృష్ణాజిల్లా మహాసభలు జరపటం అభినందనీయమని స్వచ్ఛ చల్లపల్లి నిర్మాత డాక్టర్ బి ఆర్ కె ప్రసాద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. స్వచ్ఛ చల్లపల్లి కార్యకర్తల అభ్యర్థన మేరకు ఈనెల 15, 16,17తేదీలలో మూడు రోజులు జరిగిన సభలలో ఎక్కడా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులనేవి వాడకపోవడం స్వచ్ఛ కార్యకర్తలకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. పట్టణంలో అక్కడక్కడా పెట్టిన బ్యానర్లు, తోరణాలు, స్టేజి వెనుక కట్టిన బ్యానర్, ర్యాలీలో ఉపయోగించిన జెండాలు అన్నీ గుడ్డతో చేసినవే ఉపయోగించారన్నారు గ్రామంలో ఎక్కడా ఫ్లెక్సీలు పెట్టలేదని అన్నారు.భోజనాల సమయంలో కూడా స్టీలు గ్లాసులు, మళ్లీ మళ్లీ వాడే ప్లేట్లనే ఉపయోగించడం పర్యావరణం పట్ల వాళ్ళ శ్రద్ధకు నిదర్శనమని అన్నారు. ఇక ముందు అన్ని పార్టీల వారు సొంతంగా ఇలాంటి నిర్ణయం తీసుకుని ఫ్లెక్సీలు, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులు వాడకుండా తమ కార్యక్రమాలను నిర్వహించుకుంటే మిగిలిన గ్రామలకు మన చల్లపల్లి ఆదర్శవంతంగా ఉంటుంది అని ఆనందం వ్యక్తం చేశారు.

## ముగిసిన పైడమ్మ సంబరాలు

**ప్రజాశక్తి-పెడన** : పట్టణ గ్రామ దేవత అయిన పైడమ్మ అమ్మవారి సంబరాలు అంగరంగ వైభవంగా మంగళవారంతో ముగిశాయి. పట్టణ, రూరల్ ప్రాంతాల నుంచి కాకుండా జిల్లా నలుమూలల నుంచి వేలాదిమంది భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.. 11 రోజులు పాటు సాగిన ఈ ఉత్సవాలు ఎంతో సంతరించుకున్నాయి. సాంప్రదాయ బద్ధంగా కళాకారులు డప్పు వాయిద్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలను నడుమ అంగరంగ వైభవంగా కొనసాగాయి. ఆలయ ఈవో తిక్కశెట్టి వీర వెంకట మోహన్ రావు గత నెల రోజులుగా ఏర్పాట్లపై ప్రత్యేక శ్రద్ధ చూపించారు. మునిసిపల్, పోలీస్, రెవిన్యూ తదితర శాఖల నుంచి ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకుంటూ, తీసుకోవాల్సిన జాగ్రత్తలను పాటించారు. అనంతరం అమ్మవారి గ్రామం ఊరేగింపు పెడన పురవీధుల్లో అతి వైభవంగా మంగళ వాయిద్యములు విద్యుత్ దీపాలంకరణతో నిర్వహించారు. అలాగే బుధవారం ఉదయాన్నే ఉయ్యాల సేవ, జనవరి ఐదో తేదీన భారీ అన్న దానం జరుగుతుందని ఈ సందర్భంగా ఈవో తిక్కశెట్టి వీర వెంకట మోహన్ రావు వివరించారు.

## పొలం పిలుస్తోంది

**ప్రజాశక్తి-నాగాయలంక** : కమ్మనమోలు గ్రామంలో పొలం పిలుస్తోంది మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి సంజీవ్ కుమార్ పాల్గొని మాట్లాడారు. రైతులు మరో నాలుగు రోజుల పాటు కోతలు వాయిదా వేసుకోవాలని, ఒక వేళ కోసి ఉంటే ధాన్యాన్ని సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. మండల రైతులకు టార్పలిన్ పట్టాలు రైతు సేవా కేంద్రాలలో అందుబాటులో ఉన్నాయని అత్యవసరం అయిన రైతులు వాటిని వినియోగిం చుకుని, వర్షాల అనంతరం తిరిగి అప్పజెప్పాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు మండలంలో 7 పని చేస్తున్నాయని ధాన్యాన్ని తక్కువ ధరలకు బయట అమ్ముకుని నష్టపోవద్దన్నారు.ఈ కార్యక్రమంలో, వ్యవసాయ సహాయకుడు సురేష్, రైతులు పాల్గొన్నారు.



# నేడు పూర్ణాహుతితో ముగియనున్న భవానీ దీక్షలు

**ప్రజాశక్తి - వన్‌టౌన్ :** భవానీ దీక్షల విరమణ నాల్గవ రోజు మంగళవారం పెద్ద సంఖ్యలో భవానీలు తరలివచ్చారు. అయితే బంగాళా ఖాతంలో వాయుగుండం ప్రభావంతో నగరంలో వర్షం కురుస్తున్నప్పటికీ భవానీలు ఏమాత్రం ఆగకుండా గిరి ప్రదక్షిణలో పాల్గొన్నారు. భవానీ నామస్మరణతో ఇంద్రకీలాద్రి మార్మోగింది. తెలుగు రాష్ట్రాలతో పాటు కర్నాటక, తమిళనాడు నుంచి పెద్దసంఖ్యలో యాత్రికులు తరలివచ్చారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ అధికారులు ఏర్పాట్లు చేశారు.. ఉదయం 3 గంటలకు అమ్మవారి దర్శనం ప్రారంభంతో ముందుకు సాగుతున్నారు. భవానీలు గిరి ప్రదక్షణ కుమ్మరిపాలెం, నాలుగు స్తంభాలు, సితార జంక్షన్, కబేళా, పాలప్రాజెక్ట్, చిట్టినగర్, కొత్తపేట, బ్రాహ్మణ వీధిల గుండా గిరి ప్రదక్షణలో పాల్గొన్నారు. అనంతరం వినాయకుని గుడి వద్ద నుండి క్యూ లైన్లు ద్వారా దర్శనం చేసుకుంటున్నారు. భవానీల కోసం దేవస్థానం వారు ఏడు లక్షల వాటర్ బాటిల్స్ అందుబాటులో ఉంచారు. భవానీల దీక్ష విరమణ 25వ తేదీ ఒక్కరోజు మాత్రమే ఉంది. ఈ నేపథ్యంలో 25వ తేదీ బుధవారం దర్శనానికి పెద్ద సంఖ్యలో భవానీలు తరలి వస్తారని దేవస్థానం అధికారులు అంచనా వేస్తున్నారు. భవానీల దీక్షల విరమణ 25వ తేదీతో ముగిసినా మరో రెండు రోజుల పాటు భవానీలు వస్తుంటారు. దీక్షల విరమణ చివరి రోజు డిసెంబర్ 25న ఉదయం పది గంటలకు మహాపూర్ణాహుతితో దీక్షలు ముగుస్తాయి. భవానీ దీక్ష-2024' పేరుతో ప్రత్యేక యాప్ రూపొందించారు. అయితే నాల్గవ రోజు మంగళవారం సుమారు 80 వేల మంది వరకు భవానీలు అమ్మవారిని దర్శించుకొన్నట్లు ఆలయ అధికారులు చెబుతున్నారు..

## డైరీ, కేలండర్ ఆవిష్కరణ

**ప్రజాశక్తి - మైలవరం :** స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని దైనందిన పుస్తకములు (డైరీ) కాలమాని (క్యాలెండర్)ను కళాశాల కో ఫౌండర్ హానర్ అది చైర్మన్ లక్కిరెడ్డి జయప్రకాశ్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2025 సంవత్సరంలో అందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు. కళాశాల ప్రెసిడెంట్ జి.శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపల్ అప్పారావు, రీచార్జ్ అండ్ డెవలప్మెంట్ డీన్ పిచ్చిరెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి శివాహరి ప్రసాద్, ఆఫీస్ మేనేజర్ సాంబశివరావు, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సెక్రటరీ ట్రెజరర్ గూడూరు నాగిరెడ్డి, వై సూర్య ప్రకాష్ పాల్గొన్నారు.

## కారు ఢీకొని వ్యక్తి మృతి

**ప్రజాశక్తి - జగ్గయ్యపేట :** పట్టణంలోని తొర్రగుంటపాలెం చెందిన రేమల్లె కోటేశ్వరరావు అలియాస్ చంటి వ్యవసాయ పనుల నిమిత్తం వెళ్లి తిరిగి వస్తున్న సమయంలో 65వ నెంబర్ జాతీయ రహదారి తిరుమలగిరి రోడ్డు సమీపంలో కారు అతివేగంగా వచ్చి బైక్‌ను ఢీ కొట్టింది. క్షతగాత్రులను జగ్గయ్యపేట ప్రభుత్వాస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో కోటేశ్వరరావు మృతి చెందాడు.

## చలానాలపై ప్రచారం

**ప్రజాశక్తి - కంచికచర్ల :** గతంలో వాహనాలకు నమోదైన చాలానాలను తక్షణమే చెల్లించాలని స్థానిక ఎస్సై బోనగిరి రాజు వాహనదారులను కోరారు. పెండింగ్ చలానాలను ఫోన్ ద్వారా లేదా మీసేవ ద్వారా చెల్లించే అవకాశం ఉందని, వాహనదారులు వెంటనే పెండింగ్‌లో ఉన్న చాలానాలన్నింటినీ చెల్లించాలని ఎస్సై రాజు తెలిపారు. తమ తనిఖీల్లో చలానాలు పెండింగ్ ఉన్నట్లయితే వాహనాలను తప్పనిసరిగా సీజ్

## కరెంటు చార్జీల బాదుడుపై 27న పోరుబాట

**ప్రజాశక్తి జగ్గయ్యపేట :** వైసిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు జగ్గయ్యపేట పట్టణంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఈ నెల 27వ తేదీన జరిగే 'కరెంట్ చార్జీల బాదుడుపై వైసీపీ పోరుబాట' పోస్టర్ నియోజకవర్గ సమన్వయకర్త తన్నీరు నాగేశ్వరరావు, చిల్లకల్లు మాజీ సమితి అధ్యక్షులు, జగ్గయ్యపేట మాజీ జడ్పిటిసి సభ్యులు కనపర్తి శేషగిరిరావు ఆవిష్కరించారు. అనంతరం తన్నీరు నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈనెల 27న నియోజకవర్గాల్లో కరెంట్ ఛార్జీలు తగ్గించాలని విద్యుత్ శాఖ అధికారుల కార్యాలయాల వద్ద వినతిపత్రం అందజేత, స్థానిక సబ్‌స్టేషన్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. కాబట్టి ప్రజలంతా కలిసి ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. **వన్‌టౌన్ :** ఈ నెల 27వ తేదీ ఉదయం 9.30 గంటలకు విజయవాడ పశ్చిమలోని ఊర్మిళానగర్ వైయస్ఆర్ విగ్రహం వద్ద నుంచి రామరాజ్య నగర్ సబ్ స్టేషన్ వద్దకు ర్యాలీగా వెళ్లి వినతిపత్రం అందజేయనున్నట్లు మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం వన్‌టౌన్ బ్రాహ్మణ వీధిలోగల వైసిపి కార్యాలయంలో పోరుబాట పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం వెలంపల్లి మాట్లాడుతూ 27వ తేదీన కరెంట్ చార్జీల బాదుడుపై చేపట్టిన కార్యక్రమంలో వైసిపి కార్పొరేటర్లు, నాయకులు, ప్రజలు కార్యక్రమంలో పెద్ద ఎత్తున్న పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసిపి కార్పొరేటర్లు మండేపూడి ఛటర్జీ, యరడ్ల ఆంజనేయ రెడ్డి, షేక్ ఇర్ఫాన్, బాపతి కోటిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

**నందిగామ :** నందిగామ పట్టణ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో మాజీ శాసనసభ్యులు మొండితోక జగన్మోహనరావు వాల్ పోస్టర్‌ను మంగళవారం ఆవిష్కరించారు.

**ప్రజాశక్తి - తిరువూరు :** రాష్ట్రం లో పెంచిన విద్యుత్ చార్జీలకు నిరసనగా ఈనెల 27న జరనున్న పోరుబాట వాల్ పోస్టర్లను వైసిపి నాయకులు మంగళవారం తిరువూరులో విడుదల చేశారు. వైసిపి కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని నగర పంచాయతీ చైర్ పర్సన్ గత్తం కస్తూరిబాయ్ పిలుపు నిచ్చారు.

## క్రిస్మస్ వేడుకలకు ముస్తాబైన చర్చిలు

**ప్రజాశక్తి : కంచికచర్ల :** కంచికచర్ల మండలంలో క్రిస్మస్ వేడుకలకు చర్చిలు సిద్ధం చేశారు. బుధవారం అన్ని చర్చిల్లో ప్రార్థనలు చేయనున్న విషయం తెలిసిందే. ఇందుకోసం రెండు రోజుల ముందుగానే మండలంలోని కంచికచర్ల, పరిటాల, మోగులూరు, గని ఆత్కూరు, కొత్తపేట, చెవిటికల్లు, పేరకలపాడు, కీసర, గండేపల్లి, బత్తినపాడు, ఎస్.అమరవరం, వేములపల్లి తదితర గ్రామాల్లో గల ఆర్‌సిఎం, సిఎస్ఐ చర్చిలకు రంగులు వేసి విద్యుత్ దీపాలతో అలంకరించారు. చర్చిలవద్ద, పలు కూడళ్లలో, ఇళ్ల వద్ద స్టార్లు ఏర్పాటు చేసి, విద్యుత్ కాంతులతో అలంకరించారు. మంగళవారం స్థానిక అక్షర స్కూల్లో సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు.

**వినియోగదారులతో మార్కెట్ కిటకిట**

క్రిస్మస్ పండుగ సందర్భంగా మంగళవారం వినియోగదారులతో మార్కెట్ కిటకిటలాడింది. రెడీమేడ్, వస్త్ర, ఫ్యాన్సీ, రోల్డ్‌గోల్డు, చెప్పుల షాపులు, గిఫ్ట్ ఆర్టికల్స్ షాపులు కిటకిటలాడాయి. దీంతో స్థానిక ప్రధాన రహదారి కిటకిటలాడింది.

**వత్సవాయి :** మండలంలో ఆర్.సి.ఎం, సిఎస్ఐ, హెబ్రోన్, పెంతు కోస్తు, ఐపిసిసి పలు చర్చిలో క్రిస్మస్ పండుగ సందర్భంగా ముస్తాబ్ అయ్యాయి. చర్చలకు క్రైస్తవులు, సున్నం వేసి రంగులతో విద్యుత్ దీపాలతో అలంక రించారు. అంతేకా కుండా చర్చిల దగ్గర చిన్న పూరిపాక లాంటిది వేసి ఏసుక్రీస్తు పశువుల పాకలో జన్మించాడని నిదర్శనంగా చూపిస్తున్నారు. క్రైస్తవులు 12 గంటల నుండి ప్రార్థనలో చేపట్టనున్నారు.

## స్వాతంత్ర్య సమర యోధుల్ని ఆదర్శంగా తీసుకోవాలి

**ప్రజాశక్తి - తిరువూరు :** సినిమా హీరోలను కాకుండా, దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన స్వాతంత్ర్య సయోధుల్ని, సైన్స్ పరిశోధనలతో సమాజాన్ని ముందుకు నడిపించే శాస్త్ర వేత్తలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని జనవిజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి ఎం.రాంప్రదీప్ సూచించారు. తిరువూరు భాష్యం ఉన్నత పాఠశాలలో జెవివి ఆధ్వర్యంలో యువతపై సినిమా, సోషల్ మీడియాప్రభావం అనే అంశంపై జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఎటువంటి ఒత్తిడి గురి గాకుండా, ఒక నిర్దిష్ట లక్ష్యంతో చదవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెవివి మండల ప్రధాన కార్యదర్శి డి.సుదర్శన్, గంపలగూడెం మండల ప్రధాన కార్యదర్శి బి.సైదులు, పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.కోటయ్య, కరెస్పాండెంట్ టి.నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన పథకం ఏజెన్సీలు డ్వాక్రా మహిళలకు ఇవ్వాలి

**ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం :** ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం ఏజెన్సీలను అక్షయ పాత్రకు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం విరమించుకుని, తక్షణమే డ్వాక్రా మహిళలకు ఇవ్వాలని ఏ.పి మధ్యాహ్న భోజన పథకం ఏజెన్సీ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఇబ్రహీంపట్నం మండల ప్రెసిడెంట్ కుంచం రాజేశ్వరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించాలని డ్వాక్రా మహిళలకు మధ్యాహ్న భోజన పథకం ఏజెన్సీలను అప్పగించి మరింత తోడ్పాటు అందించాలని, నిరుపేద కుటుంబంలో ఉన్న డ్వాక్రా మహిళలకు మధ్యాహ్న భోజన పథకం ఏజెన్సీలుగా ఇచ్చే వరకు సిఐటియు ఆధ్వర్యంలో పోరాటాలు ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన పథకం ఏజెన్సీ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి బి.మంగమ్మ, ఉపాధ్యక్షులు రూతు, జాయింట్ సెక్రటరీ రజిని, కోశాధికారి కోటేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రాజేశ్వరి

# పలుచోట్ల సెమీ క్రిస్మస్ వేడుకలు

**ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం :** గుడ్ సమరిటన్ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నంలో వున్న ప్రేమనికేతన్ హోమ్‌లో నివసిస్తున్న మానసిక, శారీరక వికలాంగ బాల బాలికల మధ్య క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. గుడ్ సమరిటన్ సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులైన చిట్టేల కోటేశ్వరరావు చిట్టేలు హరీష్ వారి ఆధ్వర్యంలో గడేపూడి పురుషోత్తం, వారి కమిటీ సభ్యులైన లక్కోజు విశ్వనాథ్, పొంగునేటి వెంకటేశ్వర్లు, కోలేటి నాగేశ్వరరావు ఆర్థిక సహాయంతో జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మైలవరం నియోజకవర్గ ఇన్చార్జి ఆయన అక్కల రామ్మోహనరావు (గాంధీ) చేతులమీదుగా వికలాంగులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ వ్యవస్థాపకులు క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని మాట్లాడారు. **మైలవరం :** మైలవరం బార్‌అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం బారు హాలులో సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారత్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఎ.డి.ప్రసాద్, వీటి కిషోర్లు కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. **జగ్గయ్యపేట :** పట్టణంలోని స్థానిక వైసిపి కార్యాలయంలో వైసిపి ఆధ్వర్యంలో మంగళవారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ సమన్వయకర్త తన్నీరు నాగేశ్వరరావు, చిల్లకల్లు మాజీ సమితి అధ్యక్షులు, జగ్గయ్యపేట మాజీ జడ్పిటిసి సభ్యులు కనపర్తి శేషగిరిరావు కేక్ కట్ చేసి నాయకులకు పంచి, క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని మల్కాపురం గ్రామంలో సోమవారం రాత్రి ఎల్ఇ ఎఫ్ చర్చి ఆధ్వర్యంలో స్థానిక సంఘ కాపరి టి.బాబురావు ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నూజివీడు ఎల్ఇ ఎఫ్ పాస్టర్ నెహెమియా హాజరయ్యారు. ఏసుక్రీస్తు తనను తాను తగ్గించుకొని మానవుల పాప పరిహారార్థం ఈ లోకానికి వచ్చారని ప్రేమ, దయ, కరుణకు ప్రతిరూపం ఏసుక్రీస్తు అని ఈ క్రిస్మస్ ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపాలని కోరారు. కార్యక్రమానికి ముందు యువత, మహిళలు, పిల్లలు పాటలు, నృత్యాలు, నాటికలతో ఆహుతులను అలరించారు. అనంతరం ప్రేమ విందును స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట, వత్సవాయి ఎల్ఈఎఫ్ పాస్టర్లు శాంసన్, రాజారావు, విశ్వాసులు, పాల్గొన్నారు. పట్టణంలోని విజ్ఞాన్ హై స్కూల్లో మంగళవారం సెమీ క్రిస్మస్ వేడుకలు అత్యంత ఘనంగా, కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక కాకాని నగర్ ఎల్ఇఎఫ్ చర్చి పాస్టర్ కె.శ్యాంసన్ హాజరయ్యారు. దైవజనులు విద్యార్థుల ఉద్దేశించి ప్రసంగిస్తూ యేసు తనను తాను తగ్గించుకొని మానవ రూపంలో జన్మించి, లోక రక్షణ కోసం మనుషుల పాపములను క్షమించింది తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏర్పాటు చేసిన మరియమాత, క్రిస్మస్ తాతలు, దేవదూతలు, గొర్రెల కాపరులు వేషధారణలు, క్రైస్తవ భక్తి గీతాల సాంస్కృతిక కార్యక్రమాలు బాగా ఆకట్టుకున్నాయి. **వన్‌టౌన్ :** విజయవాడ విద్యాధరపురంలోని భవిత స్పెషల్ నీడ్ చైల్డ్ డెవలప్‌మెంట్ సెంటర్‌లో సెమీ క్రిస్మస్ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హైకోర్టు న్యాయవాది జంగం సాయి రాజు హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా తొలుత కేక్ కట్ చేసి పిల్లలకి, సిబ్బందికి పంచిపెట్టి శుభాకాంక్షలు తెలిపారు. ప్రత్యేక అవసరతలు ఉన్న విద్యార్థినీ, విద్యార్థులకు ఎంతో ఓర్పు సహనం ప్రేమతో సేవలందిస్తున్న సిబ్బందిని కొనియాడారు. అనంతరం బహుమతులు అందజేశారు. భవిత్ స్పెషల్ నీడ్ చైల్డ్ డెవలప్‌మెంట్ సెంటర్ ప్రిన్సిపల్ జె. సునీత వైస్ ప్రిన్సిపల్ జె.యువరాజ్ సిబ్బందికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మాట్లాడుతూ భవిత స్పెషల్ నీడ్ చైల్డ్ డెవలప్మెంట్ సెంటర్ నందు ప్రతి పండుగను వేడుకగా నిర్వహిస్తూ విద్యార్థుల్లో ఉత్సాహాన్ని పెంపొందిస్తున్నామన్నారు. ఆర్టీసీ వర్క్ షాప్ రోడ్డులో ఉన్న స్పెషల్ నీడ్ చైల్డ్ డెవలప్మెంట్ సెంటర్ సేవలను ప్రత్యేక అవసరతలు ఉన్న విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు వినియోగించుకోవాలని ప్రిన్సిపాల్ సునీత కోరారు. వివరాల కోసం ఫోన్ నెంబర్ 9985951397 ను సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో ప్రత్యేక అవసరాలు ఉన్న విద్యార్థులు క్రిస్మస్ తాత వేషధారణ ధరించారు. **తిరువూరు :** తిరువూరు శ్రీనిధి పాఠశాలలో మంగళవారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఎల్ ఈ ఎఫ్ చర్చి పాస్టర్ జార్జి ముల్లర్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి క్రీస్తు జననం గురించి వివరించారు. విద్యార్థుల నృత్య ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. **రెడ్డిగూడెం :** రెడ్డిగూడెం మండలానికి చెందిన టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కె వి వి సత్యనారాయణ (విజయబాబు) యూత్ ఆధ్వర్యంలో తెలుగు యువత మండల మాజీ అధ్యక్షుడు ఉయ్యూరు వెంకటేశ్వరరెడ్డి (పెద్దబాబు) ద్వారా మండలంలో ఉన్న 125 చర్చిలకు క్రిస్మస్ పండుగ సందర్భంగా కేకులు పంపిణీ చేశారు. **విజయవాడ :** పర్వతనేని బ్రహ్మయ్య సిద్ధార్థ కళాశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం రమేష్ మాట్లాడుతూ క్రిస్మస్ అనేది ప్రజలందరూ శాంతియుతంగా సామరస్యంగా కలిసి మెలసి జీవించాలని మహోన్నత సందేశాన్ని అందించే పండుగగా, వేడుకగా చూడాలని తెలిపారు. కళాశాల డైరెక్టర్ వేమూరి బాబూరావు మాట్లాడుతూ భారతదేశ ప్రత్యేక లక్షణమైన భిన్నత్వంలో ఏకత్వాన్ని కళాశాలలో విద్యార్థులందరికీ తెలియజేసే విధంగా కార్యక్రమాలు నిర్వహించడం కళాశాల గొప్పతనం అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు జీసస్ జననం గురించి ఆయన త్యాగం గురించి పాటల రూపంలో నాటకాల రూపంలో అత్యంత సుందరంగా వివరించారు. ఈ కార్యక్రమాన్ని గుడ్ హ్యాబిట్స్ క్లబ్ కన్వీనర్ డాక్టర్ రోహిణి కుసుమ, విమెన్ ఎంపవర్మెంట్ సెల్ కన్వీనర్ కవిత ,లెక్చరర్లు భవ్య, శేషారత్నం గార్లు పర్యవేక్షించారు. .నవీ, మేఘన, చరణ్ ,జాహ్నవి అనురాధ తదితర విద్యార్థులు పాల్గొన్నారు. **నందిగామ :** నందిగామ పోలీస్ స్టేషన్ లో మంగళవారం సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. నందిగామ ఏసిపి తిలక్, సీఐ వైవియల్ నాయుడు, ఎస్సై అభిమన్యు మరియు పోలీసు సిబ్బంది క్రిస్మస్ కేక్ కట్ చేశారు. ప్రజలకు పంపిణీ చేశారు. **ఇబ్రహీంపట్నం :** క్రీస్తు బోధనలు ప్రపంచ శాంతికి దోహదపడతాయని ఎంఎల్ఏ వసంత కృష్ణ ప్రసాద్ అన్నారు. క్రిస్మస్ వేడుకలు పురస్కరించుకొని ఇబ్రహీంపట్నం బేతేలు చర్చ్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ కేక్ కట్ చేసి అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

# సమస్యలపై పోరాటాలకు సిద్ధం కావాలి

- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్

మాట్లాడుతున్న దోనేపూడి కాశీనాథ్

**ప్రజాశక్తి-విజయవాడ :** సమస్యలు పరిష్కారమయ్యేంత వరకు సిపిఎం మిలిటెంట్ పోరాటాలకు సిద్ధమవుతున్నట్లు, వీటికి ప్రజలు సంపూర్ణ మద్దతుని వ్వాలని ఆపార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ పేర్కొన్నారు. ఈ నెల 22న జరిగిన ఆపార్టీ సెంట్రల్ సిటీ కమిటీ మహా సభ చేసిన నిర్ణయాలు, భౌష్యత్ కర్తవ్యాలను స్థానిక గవర్నర్‌పేటలోని శ్రీశ్రీభవన్‌లో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో కాశీనాద్ వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం అడ్డగోలుగా పెంచిన వేల కోట్ల విద్యుత్ సర్దుబాటు చార్జీలను రద్దు చేయాలని, పూర్తి స్థాయిలో బుడ మేరు వరద సాయం అందించాలని తదితర నియోజక వర్గం స్థాయిలో పరిష్కరించాల్సిన 16 అంశాలపై తీర్మానించి ఉద్యమ కార్యాచరణకు పిలుపు నిచ్చామన్నారు. ఎన్నికయిన నూతన కమిటీ ఆధ్వర్యంలో తమ పార్టీ రాజీలేని పోరాటం చేస్తుందని, వీటికి ప్రజల నుంచి సహకారం అందించాలని కోరారు. పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీ కనుగుణంగా సింగ్‌నగర్ రెండవ ఫ్లైఓవర్ నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వాంబేకాలనీ ఆర్‌యుబిని తక్షణమే ప్రారంభించాలని కోరారు. ఏళ్ల తరబడి ఈ ఆర్‌యుబి సమస్య పరిష్కారం కాక ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గత సెప్టెంబర్ మాసంలో సంభవించిన బుడమేరు వరదలకు నష్టపోయిన వారిలో నేటికీ 1100 మంది (30శాతం) కి ఎటువంటి సాయం అందలేదని, తక్షణమే అన్ని విధాలుగా వారిని ఆదుకోవాలని కోరారు. ఎప్పటి నుంచో పంపిణీకి నోచుకోని టిడ్కో గృహాల్లో నిర్మాణాలు పూర్తి అయిన ఏడు వేల గృహాలను వెంటనే సదరు లబ్దిదారులకు కేటాయించి, పంపిణీ చేయాలని, అలాగే నిర్మాణాలు ఆగిపోయిన మూడు వేల గృహాలను వెంటనే పూర్తి చేయాలని కోరారు. సెంట్రల్ సిటీ నూతన కమిటీ వివరాలను కాశీనాద్ వెల్లడించారు. సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి భూపతి రమణారావు మాట్లాడుతూ మహాసభ తీసుకున్న నిర్ణయాల కార్యాచరణను బుధవారం నుంచి ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఇళ్లు, ఇళ్ల స్థలాలు లేక వేలాది మంది ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఇటువంటి తరుణంలో ఎప్పటి నుంచో డిమాండ్‌గా వస్తున్న డిస్నీల్యాండ్ 57 ఎకరాల స్థలాన్ని పేద ప్రజలకు ఇళ్ల స్థలాలుగా కేటాయించి, ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలని, ప్రతి ఇంటి నిర్మాణానికి రూ. ఐదు లక్షలు ప్రభుత్వం ఆర్థిక సాయం చేయాలని కోరారు. ఎప్పటి నుంచో పెండింగ్‌లో ఉన్న వాంబేకాలనీ, ఆర్‌ఆర్‌పేట ఇళ్ల రిజిస్ట్రేషన్ సమస్యను తక్షణమే పరిష్కరించాలని, రిజిస్ట్రేషన్‌తో కూడిన పట్టాలు పంపిణీ చేయాలని కోరారు. ఆటో, ముఠా, ఇతర అసంఘటిత రంగ కార్మికులపై పోలీసులు, ఆర్టీఓ అధికారుల వేధింపులు, కేసులు ఆపాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శివర్గ సభ్యులు కె దుర్గారావు, కె సరోజ తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటుతున్న దృశ్యం

## మొక్కలు నాటిన లయన్స్ క్లబ్ సభ్యులు

**ప్రజాశక్తి-గుడ్లవల్లేరు :** లయన్స్ క్లబ్ అఫ్ గుడ్లవల్లేరు వారి ఆధ్వర్యంలో స్థానిక జగనన్న కాలనీ ప్రధాన రహదారిలో మంగళవారం వంద మొక్కలు నాటినట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు నిమ్మగడ్డ శశికళ తెలిపారు. అంబటి మధుమోహన కృష్ణ సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ జిల్లా మాజీ గవర్నర్ వైపీసీ ప్రసాద్, లయన్స్ క్లబ్ సభ్యులు చాపరాల బాలాజీ, సూరపనేని పరంధామయ్య, పెంటపాటి చిట్టిబాబు పాల్గొన్నారు.

## చిన్నారి ఆచూకీ కనిపెట్టకపోవడం విచారకరం

**ప్రజాశక్తి-అవనిగడ్డ :** పంచాయతీ పరిధిలోని లంకమ్మవాన్యం సమీపంలో కాలువ గట్టుపై నివసిస్తున్న ఓ కుటుంబానికి చెందిన చిన్నారి దివ్య అదృశ్యమై 15 రోజులు గడుస్తున్నా ఇప్పటివరకు పోలీసులు ఆ బాలిక అదృశ్యాన్ని కనిపెట్టలేకపోవడం విచారక రమని వైసిపి నాయకులు గౌతమ్ విమర్శించారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో 30 వేల మంది ఆడపడుచులు ఈ రాష్ట్రంలో మిస్ అయ్యారని వారిని తీసుకువస్తానని అసత్య ప్రచారాలు చేసిన రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎంత మంది ఆడబిడ్డలను తిరిగి తీసుకొచ్చారు చెప్పాలన్నారు. సాక్షాత్తు కూటమి ప్రభుత్వం జనసేన పార్టీకి చెందిన అవనిగడ్డ ఎమ్మెల్యే కార్యాలయానికి అతి దగ్గర ప్రాంతమైన లంకమ మాన్యానికి చెందిన చిన్నారి దివ్య కనిపించకుండా పోయి రోజులు గడుస్తున్నా మిస్సింగ్‌ను నేటికీ పోలీసు యంత్రాంగం చేదించలేదన్నారు.

## కరెంటు ఛార్జీలపై ప్రజాబ్యాలెట్

**ప్రజాశక్తి - జగ్గయ్యపేట :** కూటమి ప్రభుత్వం పెంచిన కరెంటు ఛార్జీలపై సిపిఎం ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద స్మార్ట్ మీటర్ల రద్దు చేయాలని, ప్రజలపై విద్యుత్ భారాలను ఉపసంహరించాలని కోరుతూ ప్రజా బ్యాలెట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం సీనియర్ నాయకులు కోటా కృష్ణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే తాము కరెంటు ఛార్జీలు పెంచమని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత మాట తప్పి ప్రజలపై ట్రూ అప్ ఛార్జీల పేరుతో విద్యుత్ భారాలు మోపిందన్నారు. ప్రజలపై పెరిగిన కరెంటు బిల్లులతో కూటమి ప్రభుత్వం బాదుడు ప్రారంభించిందన్నారు. బిల్లుల్లో మూడు సర్దు'పోట్లు' వచ్చేనెల మరో సర్దు 'పోటు' అదాని, కార్పొరేట్లకు వరాలు కురిపిస్తూ ప్రజలపై భారాలు మోపుతుందన్నారు. కరెంటు బిల్లులలో దాగిన పాలకుల దోపిడీని వ్యతిరేకించాలని, విద్యుత్ భారాలపై ప్రజలు గళం విప్పి పాలకులను నిలదీయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రజలు పెంచిన విద్యుత్ ఛార్జీలకు వ్యతిరేకంగా బ్యాలెట్ ద్వారా ఓటు వేసి తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కోట రవికుమార్, దాసరి నాగేశ్వరరావు, వివి రాంప్రసాద్, జె వెంకటరావు, దంతాల నరేంద్ర, దీప్లా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

వాహనదారులకు కౌన్సిలింగ్ ఇస్తున్న ఏడిసిపి రామకృష్ణ

## వాహనదారులకు కౌన్సెలింగ్

**ప్రజాశక్తి - వన్‌టౌన్ :** ద్విచక్ర వాహనాలపై ప్రయాణిస్తూ హెల్మెట్ ధరించని వారికి వన్‌టౌన్ పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి, వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. మంగళవారం శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవాలయం మోడల్ గెస్ట్ హౌస్ వద్ద హెల్మెట్ ధరించకుండా ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహన దారులను పోలీసులు ఆపి వారికి నో హెల్మెట్ చలానాలు విధించి తదుపరి వారందరికీ కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వెస్ట్ జోన్ ఏడిసిపి గున్నం రామక్రిష్ణ, వెస్ట్ జోన్ ఏసిపి దుర్గారావు, వన్‌టౌన్ సిఐ గురుప్రకాష్ పాల్గొన్నారు.

# ఘనంగా సెమీక్రిస్మస్ వేడుకలు

**ప్రజాశక్తి-చల్లపల్లి :** స్థానిక విజయ క్రాంతి జూనియర్, డిగ్రీ కాలేజ్ లో సెమీ క్రిస్మస్ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాస్టర్ వేములపల్లి సురేష్ మాట్లాడుతూ దైవ కుమారుడు జీసస్ మానవునిగా జన్మించిన రోజును ప్రపంచవ్యాప్తంగా క్రిస్మస్ పండుగ జరుపుకుంటారని ఏసుప్రభు జీవనం అందరికీ ఆదర్శప్రాయమని తెలియజేశారు. పాస్టర్ ఇమ్మానియేల్ మాట్లాడుతూ నిస్సహాయులపై కరుణ, సాటివారిపై ప్రేమ, క్షమ, సహనం, దాతత్వం, త్యాగం ఇవన్నీ తన జీవితం ద్వారా మానవాళికి క్రీస్తు అందించిన మహోన్నత సందేశాలని అన్నారు. పాస్టర్ భాస్కరావు మాట్లాడుతూ ఏసుక్రీస్తు ప్రేమను అందరికీ చూపడమే నిజమైన క్రిస్మస్ అని తనను తాను ప్రేమించినట్లే పొరుగు వారిని ప్రేమించాలన్నారు. పాస్టర్ జోయల్ మాట్లాడుతూ క్రీస్తు బోధనలు పాటిస్తే గొప్పవారు అవుతారని తెలియజేశారు. అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. క్రిస్మస్ తాత అలంకరణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ దుట్టా శివరామ ప్రసాద్, పాస్టర్ రాజరత్నం, పాస్టర్ చైతన్య, కళాశాల అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

అలాగే చల్లపల్లి మండల నడకుదురు

పంచాయతీ శివారు నిమ్మగడ్డలో డార్క్ నెస్ టు లైట్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలోమంగళవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరి గాయి. ఈ సందర్భంగా మినిస్ట్రీస్ నిర్వాహకులు కరుణానిధి క్రిస్మస్ సందేశాన్ని అందించారు. రూ.65వేల విలువైన దుస్తులను వద్ధులు, వితంతువులకు అందచేశారు. **ప్రజాశక్తి-హనుమాన్ జంక్షన్( గన్నవరం) :** బండారుగూడెం గ్రామంలో మంగళవారం సియస్ఐ చర్చ్‌లో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. దైవ సందేశం పాస్టర్ జాన్ మహేష్ అందించారు. సంఘ పెద్దలు సుమ, కలతోటి పెద్ద చెన్నయ్య పరిమి రాకేష్ పాల్గొన్నారు.

# అడ్డగోలుగా చేపల చెరువుల తవ్వకాలు

- అమలు కానీ సడా యాక్ట్
- ప్రభుత్వ ఆదాయానికి భారీగండి

**ప్రజాశక్తి పెడన :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అభివృద్ధి సంక్షేమ పథకాల కోసం కోట్ల రూపాయలు వెచ్చిస్తున్న వాటి ఆదాయానికి మాత్రం కింది స్థాయి నాయకులు, అధికారులు గండి కొడుతున్నారు. అందువలన ప్రభుత్వ పథకాలు పూర్తిస్థాయిలో సద్వినియోగం జరగడం లేదని తెలుస్తోంది. ఇందుకు జిల్లా కేంద్ర కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న పెడన నియోజకవర్గం లో నిబంధనలకు వ్యతిరేకంగా జరుగుతున్న పనులే ఉదాహరణ.

పెడన మండలంలోని నందమూరు, కాకర్లమూడి, దేవరపల్లి, ఎస్వీ పల్లి గ్రామాలతో పాటు పలు గ్రామాల్లో రొయ్యల, చేపల చెరువుల తవ్వకాలు అడ్డగోలుగా సాగుతున్నాయి. అయితే ఈ తతంగం అంతా చూస్తున్న రెవెన్యూ యంత్రాంగం పట్టి పట్టనట్లుగా వ్యవహరన్న ఆరోపణలు వెల్లి వెత్తుతున్నాయి. అంతేకాకుండా గత పది రోజులు క్రితం చెరువులు తవ్వకాలపై మండల స్థాయి రెవెన్యూ అధికారులకు సమాచారం ఇచ్చిన నేటికీ విచారణ కూడా చేపట్టలేదని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపి స్తున్నారు. రెండు రోజులు క్రితం నందమూరు లచ్చబండ కాలువకు ఆనుకొని, దేవరపల్లి, ఎస్వీ పల్లి గ్రామాల నుంచి చేపల చెరువులో తవ్వకాలపై రెవెన్యూ అధికారులకు సమాచారం అందించినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోవడంతో రెవెన్యూ శాఖపై ప్రజలు తీవ్ర అసంతప్తి వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా జింజేరు, లంకల కలగుంట గ్రామాల్లో భారీ స్థాయిలో కొత్తవి చెరువులను తవ్వేందుకు ఇప్పటికే రంగం సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. ఇదంతా చూస్తున్న సంబంధిత శాఖాధికారులు చోద్యం చూస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

**జాడరాని సడయాక్ట్....**

గత వైసిపి ప్రభుత్వం 2022 ఆగస్టు 31వ తేదీన సడా యాక్ట్ ని అమల్లోకి తీసుకొచ్చింది. దీనివలన మత్స్య శాఖ కు అనుకూలంగా ఉన్న ప్రాంతాల్లో చేపల, రొయ్యల చెరువులను తవ్వకాలకు అనుమతులు ఇస్తూ అలాగే జీవిత కాలం ఈ సడలింపు ఉంటుందంటూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులోని భాగంగానే ఎకరానికి వెయ్యి రూపాయలు చొప్పున ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉంది. కానీ పెడన మండలంలో ప్రస్తుతం దాదాపు 500 ఎకరాల్లో చేపల రొయ్యల చెరువులో మరమ్మతులు జరుగుతున్నాయి. కానీ వీటిల్లో సగానికి పైగా సడయాక్ట్ అనుమతులు లేకుండా మరమ్మత్తులు చేస్తున్నారు. ఇదంతా చూస్తున్న రెవెన్యూ అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని తెలుస్తోంది. ఇందుకు నందమూరు గ్రామంలోని లజ్జ బండ కల్వకు ఆనుకుని ఉన్న చెరువులతోపాటు దిరిశివల్లి గ్రామాల్లో అక్రమంగా తవ్వకాలు చేస్తున్న సమాచారం ఉన్నప్పటికీ కన్నెత్తి చూడక పోవడమే నిదర్శనం.

**పనులను నిలిపివేశం : ఇంచార్జ్ ఆర్ఐ విజయలక్ష్మి**

నందమూరూ, దేవరపల్లి గ్రామాల్లో అక్రమంగా మరమ్మత్తులు చేస్తున్న చేపల చెరువులపై సమాచారం తెలిసిన వెంటనే వెళ్ళాం. నందమూరు లచ్చబండ డ్రైనేజీ ఆనుకుని ఉన్న చెరువులను చెరువులలో మరమ్మత్తుల దశ్యాన్ని పరిశీలించిన అనంతరం నీలిపివేశం. దేవరపల్లి, ఎస్వీ పల్లి గ్రామాల్లో పర్యటించి వివరాలను సేకరిస్తాం

# మామిడి ఆశలు ఆవిరేనా...!

**ప్రజాశక్తి - మైలవరం :**

ప్రకృతి వైపరీత్యాలు అన్నదాతలకు ఆందోళన కలిగిస్తున్నాయి. ఖరీఫ్ సీజన్లో పంటలు సాగుచేసి తీవ్రంగా రైతులు నష్టపోయారు. దీంతో మామిడి సాగుపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో కురుస్తున్న వర్షాలకు మామిడి పూత మాడి, రాలిపోవటంతో ఏం చేయాలో దిక్కుతోచక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

మైలవరం నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో వేలాది ఎకరాల్లో మామిడి తోటలు విస్తరించి ఉన్నాయి. మైలవరం మండలంలో 6,800, రెడ్డిగూడెం మండలంలో 10 వేలు, జి.కొండూరు మండలంలో సుమారు 5 వేల ఎకరాల్లో మామిడి తోటలు విస్తరించి ఉన్నాయి. సహజంగా నవంబర్, డిసెంబర్ నెలలో మామిడి తోటల్లో పూత వస్తుంది. సరైన సమయంలో పూత రాకపోతే దిగుబడి తగ్గే అవకాశం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. మామిడికి పగలువేడి రాత్రి చలి వాతావరణం ఎక్కువగా ఉండాలి. ఇలా ఉంటే డిసెంబర్ నెల నాటికి సుమారు 80శాతం తోటల్లో పూతలు కనిపిస్తాయి. ఈ ఏడాది వాతావరణం మామిడికి ఆనుకూలంగా లేదు. దీనివల్ల ఇప్పటివరకు కనీసం 30 నుండి 40 శాతం తోటలోనే పూత కనిపిస్తుంది. ఈ పూత కూడా బంగినపల్లి రకం కంటే తోతాపూరి (కలెక్టర్) రసాలు రకంలోనే ఎక్కువగా కనిపిస్తుంది. ఇటీవల వెంట వెంటనే అల్పపీడన ప్రభావంతో కురుస్తున్న వర్షాలకు వచ్చిన పూతలో కొంతమేర మాడిపోయి రాలిపోతుంది. కొత్తగా వచ్చే పూత కనిపించకపోగా వచ్చిన పూత రాలిపోవడంతో మామిడి రైతులు ఆందోళన చెందుతున్నారు.

**పెరిగిన పెట్టుబడులు..**

ఎకరానికి రూ.25 వేలకు పైగానే పెట్టుబడిలు పెట్టినట్లు రైతులు పేర్కొంటున్నారు. గత ఏడాది కంటే ఈ ఏడాది ఎక్కువగానే పెట్టుబడి పెట్టినట్లు మంగాపురానికి చెందిన రైతు సుబ్బారెడ్డి తెలిపాడు. ఈ ఏడాది పెట్టిన పెట్టుబడులు కూడా రాని పరిస్థితి నెలకొందని రైతులు పేర్కొంటున్నారు.

**పట్టించుకోని అధికారులు..**

మామిడి తోటల ను పరిశీలించి ఎప్పటి కప్పుడు రైతులకు సూచనలు సలహాలు ఇవ్వాల్సిన ఉద్యాన శాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పలువురు రైతులు విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. సీజన్ ప్రారంభ మయ్యే ముందు సెప్టెంబర్, అక్టోబర్ నెల నుంచి రైతులతో సమావేశాలు నిర్వహించి ఏయే మందులు పిచికారి చేయాలి, నీటి తడులు ఎప్పుడు ఇవ్వాలి వచ్చిన పూతల నువెలా సంరక్షించు కోవాలో అవగాహన కల్పించాల్సి ఉంది.

పొందుగలలో మామిడి తోట

తుఫాన్ ప్రభావంతో పడుతున్న వర్షాలకు మాడుతున్న ముందుగా వచ్చిన పూత

**రైతులకు అన్నీ కష్టాలే - వజ్రాల వెంకటరెడ్డి, రైతు సంఘం మండల కార్యదర్శి**

ఈ ఏడాది రైతులకు అన్నీ కష్టాలే. పంట చేతికి వచ్చే సమయానికి తుపాన్ రూపంలో తీవ్రంగా నష్టపోతున్నాడు. ఈ ఏడాది పెసర, మినుము, వరి, పంటలు చేతికొచ్చిన సమయానికి తుపాను ప్రభావంతో వర్షాలు రావడంతో తీవ్రంగా నష్టపోయాడు. ప్రస్తుతం తుపాన్ ప్రభావంతో వర్షాలు కురవడంతో మామిడిలో వచ్చిన పూత రాలుతుంది. దీంతో రైతు పెట్టిన పెట్టుబడి కూడా రాని పరిస్థితి.

**పూతలు మాడిపోతున్నాయి - వజ్రాల బాలకష్టారెడ్డి మామిడి రైతు, చిలుకూరు వారి గూడెం**

ముందుగా వచ్చిన తోటల్లో పడుతున్న వర్షాలకు పూతలు మాడి రాలిపోతున్నాయి. ఎకరానికి 25 వేలకు పైగానే పెట్టుబడి పెట్టాను. ప్రస్తుతం పెట్టుబడి కూడా రాని పరిస్థితి. రైతులు తుపాను ప్రభావం వల్ల తీవ్రంగా నష్టపోతున్నారు. ప్రభుత్వం స్పందించి రైతులను ఆదుకోవాలి.

## షటిల్ విజేతలు నటరాజ్, ఇరహాన్ టీం

**ప్రజాశక్తి - జగ్గయ్యపేట :** జగ్గయ్యపేటలో మూడు రోజుల నుంచి ఉత్సాహ భరితంగా జరిగిన ఫ్రెండ్స్ రీ క్రియేషన్స్ షటిల్ టోర్నమెంట్ విజేతలుగా స్థానిక నటరాజ్ –, ఇరహాన్ టీం రన్నర్స్‌గా రిక్రేషన్స్ వారి హోమ్ టీం ఆర్టీసీ హనుమంతరావు – కార్తీక్ టీం, నాలుగో బహుమతిగా టీచర్ నాగేశ్వరరావు రాంబాబు టీం గెలుపొందారు. గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి ప్రైజ్ మనీ 5116 రూపాయలను మోమెంటులను రాజ్ కిషోర్ నాని, కంగన్ రమేష్, భూపతి రాంబాబు న్యాయవాది ఆరేపల్లి వెంకటేశ్వర్లు హరి సోమవారం రాత్రి జరిగిన బహుమతి ప్రధానం కార్యక్రమంలో అందజేశారు. ఈ టోర్నమెంట్‌ను అద్భుతంగా నిర్వహించిన ఉపాధ్యాయులు పెసరమిల్లి వెంకటేశ్వరరావు, ఉపేంద్ర, ఆర్టీసీ హనుమంతరావులను ఎంసిఎల్ విశ్వనాథం, శ్రీను అభినందించారు. ఈ సందర్భంగా అతి త్వరలో ఒక మేఘా టోర్నమెంట్ నిర్వహిస్తామని సంస్థ ప్రతినిధులు నాని తెలిపారు. ఈ కార్యక్రమంలో 108 రమేష్, గడ్డం రమేష్, అల్లిక నరసింహారావు, కామినేని రమేష్, యాకోబు తదితరులు పాల్గొన్నారు.

## అమ్రిత సాయి విద్యార్థి ప్రతిభ

**ప్రజాశక్తి - కంచికచర్ల :** కంచికచర్ల మండలం పరిటాల పరిధిలోగల అమ్రిత సాయి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థిని విజయవాడలో నిర్వహించిన ఫ్యాషన్ వీక్‌లో అవార్డు కైవసం చేసుకుందని కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ కె.రామ మోహనరావు తెలిపారు. ఇటీవల విజయవాడలో మోడల్ ఆఫ్ ది ఇయర్ రన్‌వే ఫ్యాషన్ వీక్ ఘనంగా జరిగింది. స్వర్ణ కన్వెన్షన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో రన్ వే ఫ్యాషన్ వీక్ విభాగంలో ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుండి మొత్తం 25 మంది విద్యార్థులు పోటీ పడగా అమ్రిత సాయి కలాశాలలో బి.టెక్ రెండో సంవత్సరం చదువుతున్న విద్యార్థిని సులోచన రాణి రెండో స్థానం కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా నిర్వాహకులు విద్యార్థినికి మెడల్, ప్రశంసా పత్రం అందజేశారు. మంగళవారం కళాశాలలో ప్రినాసిపాల్ డాక్టర్ ఎం.శశిధర్ అధ్యక్షతన జరిగిన కార్యక్లమంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని సులోచనారాణిని కళాశాల సెక్రటరీ, కరెస్పాండెంట్ కె.రామ మోహనరావు, అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ పి.చిరంజీవి, అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ డాక్టర్ ఎం.శ్రీదేవి అన్ని విభాగాల అధిపతులు అభినందించారు.

## 'మధ్యాహ్న భోజనం అక్షయపాత్రకు అప్పగించొద్దు'

**ప్రజాశక్తి - తిరువూరు :** విజయవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రవేశపెడుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని అక్షయపాత్ర ద్వారా నిర్వహించాలన్న నిర్ణయా న్ని ఉపసంహరించుకోవాలని సిఐటియు ఎన్టీ ఆర్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎ.వెంక టేశ్వరరావు, ఎన్ సీహెచ్. శ్రీనివాస్, జిల్లా కార్య దర్శి బి.వెంకటేశ్వరరావులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తిరువూరు సుందరయ్య అజ్ఞాన కేంద్రంలో మంగళవారం విలేకర్లతో మాట్లాడుతూ జిల్లాలో 10 జూనియర్ కాలేజీల్లో ఈ పథకాన్ని ప్రవేశపెడుతున్నట్లు, వాటిలో విజయవా డలో ఉన్న నాలుగు జూనియర్ కాలే జీలలో మధ్యాహ్న భోజన పథకం ఏజెన్సీలకు కాకుండా అక్షయపాత్రకు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయిం చిందని చెప్పారు. ఈనిర్ణయాన్ని రాష్ట్ర ప్రభు త్వం వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. మధ్యహ్న భోజన పథకం ఏజెన్సీలకే ఇవ్వాలని సిఐటియు కోరుతుందని వారు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అక్షయ పాత్రకే ఈ పథకాన్ని అప్పగించడం అంటే పిల్లల ఆరోగ్యాన్ని అక్షయపాత్రకు ఫణంగా పెట్టడం తప్ప ఇంకోటి కాదన్నారు. పిల్లలు ఆరోగ్యాన్ని దష్టిలో పెట్టు కుని వాళ్లకి మెరుగైన భోజనాన్ని అందించడం కోసం మధ్యాహ్నం భోజనం పథకం ఏజెన్సీల ద్వారానే చేయించాలని సీఐటీయూ డిమాండ్ చేస్తున్నట్లు శ్రీనివాస్ తెలిపారు. ప్రభుత్వం తన నిర్ణయాన్ని ఉపసంహరించుకోకపోతే పెద్ద ఎత్తు న ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు.

మాట్లాడుతున్న ఎన్‌సిహెచ్.శ్రీనివాస్

## 28న మెగా వికసిత్ భారత్ జాబ్‌మేళా

**ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ :** ఎన్టీఆర్ జిల్లాలోని నిరుద్యోగ యువత ఈ నెల 28వ తేదీ విజయవాడలో నిర్వహించనున్న మెగా వికసిత్ భారత్ జాబ్ మేళా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ అన్నారు. మెగా వికసిత్ భారత్ జాబ్ మేళాకు సంబంధించిన సమగ్ర సమాచార పోస్టర్లను విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్, కలెక్టర్ డా. జి.లక్ష్మీశ.. వివిధ శాఖల అధికారులతో కలిసి మంగళవారం కలెక్టరేట్‌లో ఆవిష్కరించారు. విజయవాడ, మొగల్రాజ పురంలోని వీరమాచనేని పెద్దయ్య సిద్ధార్థ పబ్లిక్ స్కూల్ ప్రాంగణంలో శనివారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జాబ్ మేళా జరుగుతుందని.. ఇందుకు సంబంధించి ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎంపీ కేశినేని శివనాథ్, జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ తెలిపారు. జాబ్‌మేళాను యువత సద్వినియోగం చేసుకునేలా వివిధ మార్గాల ద్వారా సమాచారాన్ని చేరవేస్తున్నట్లు వెల్లడించారు. యువతకు సుస్థిర ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు జాబ్‌మేళాను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎస్ఎస్‌సి, ఇంటర్, ఐటీఐ, డిప్లొమా, ఏదైనా డిగ్రీ, బీటెక్, పీజీ పూర్తిచేసిన అర్హత ఉన్నవారికి వివిధ కంపెనీలు ఉద్యోగాలు కల్పించనున్నట్లు వివరించారు. 50కి పైగా సంస్థల్లో దాదాపు మూడు వేల ఖాళీలు అందుబాటులో ఉన్నాయని, ఔత్సాహిక అభ్యర్థులు https://vikasajobs.com/jobmela_register.php?idR690 లింక్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని వికాస ప్రాజెక్టు డైరెక్టర్ కె.లచ్చారావు తెలిపారు. పూర్తి వివరాలకు 77993 76111, 93815 30964 నంబర్లకు ఫోన్ చేయొచ్చన్నారు. జాబ్ మేళాను సద్వినియోగం చేసుకునేందుకు ఎలాంటి రుసుం చెల్లించాల్సిన అవసరం లేదని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ బిల్డింగ్ అదర్ కనస్ట్రక్షన్ వర్కర్స్ అడ్వయిజరీ కమిటీ చైర్మన్ గొట్టుముక్కల రఘురామరాజు, టి.ఎన్.టి.యు.సి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పర్చూరి ప్రసాద్, టి.ఎన్.ఎస్.ఎస్. జిల్లా ప్రధాన కార్యదర్శి పి.చరణ్ సాయి యాదవ్, వికాస పీడీ కె.లచ్చారావు, డిఆర్‌డిఏ పీడీ కె.శ్రీనివాసరావు, జిల్లా నైపుణ్యాభివద్ధి అధికారి ఎస్.శ్రీనివాసరావు, ఎల్‌డీఎం కె.ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

## గోద్రెజ్ అగ్రోవెట్ లిమిటెడ్ నుంచి సీడ్స్ అఫ్ గుడ్‌నెస్ ఆవిష్కరణ

**ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ :** ప్రముఖ వ్యవసాయ వ్యాపార సంస్థ గోద్రెజ్ అగ్రోవెట్ లిమిటెడ్, కిసాన్ దివస్ 2024కి దారితీసే బ్రాండ్ ఫిల్మ్‌ను ఆవిష్కరించిందని సంస్థ ప్రతినిధి ఎం.రాజేష్ తెలిపారు. నగరంలోని సంస్థ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీడ్స్ అఫ్ గుడ్‌నెస్ పేరుతో తీర్చిదిద్దిన ఈ చిత్రం, నిరంతరం మారుతున్న వాతావరణం పరిస్థితులు తెలియచేస్తుందన్నారు. మారిన వ్యవసాయ పరిస్థితుల నేపథ్యంలో రైతులతో భుజం భుజం కలిపి నిలబడాలనే సంస్థ నిబద్ధతను పునరుద్ఘాటిస్తుందని తెలిపారు. క్రియేటివ్‌ల్యాండ్ ఆసియాతో పాటు గోద్రెజ్ ఇండస్ట్రీస్ గ్రూప్ కార్పొరేట్ బ్రాండ్, కమ్యూనికేషన్స్ టీమ్‌చే రూపొందించబడిన సీడ్స్ అఫ్ గుడ్‌నెస్ వ్యవసాయ కుటుంబాలను ఉద్ధరించడానికి గోద్రెజ్ అగ్రోవెట్ చేపడుతున్న విభిన్న కార్యక్రమాలను ప్రదర్శిస్తుందని తెలిపారు.

## లైసెన్సులు బ్రేక్ విధానాన్ని ప్రభుత్వ ఆధీనంలోనే ఉంచాలి

**ప్రజాశక్తి - విజయవాడ :** ఆటో మోటార్ వాహనాలకు లైసెన్సులు బ్రేక్ చేసే విధానాన్ని ప్రభుత్వ ఆధీనంలోనే ఉంచాలని ఆలిండియా రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ (ఎఐఆర్‌టిడబ్ల్యుఎఫ్) రాష్ట్ర కోశాధికారి కె.దుర్గారావు కోరారు. విజయవాడ సిటీ ఆటో వర్కర్స్ యూనియన్ (సిఐటియు) రైల్వే స్టేషన్ పార్సెల్ ఆఫీస్ ఆటో స్టాండ్ మహాసభ బి.ఆర్.టి.ఎస్ రోడ్డులోని నండూరి ప్రసాద్ రావు భవన్ సి.ఐ.టి.యు కార్యాలయంలో మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా దుర్గారావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాల ఫలితంగా ఆటో, మోటార్ కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఇటువంటి తరుణంలో ఆటో, మోటార్ కార్మికులను ఆదుకోవాల్సింది పోయి "మూలిగే నక్క మీద తాటికాయ పట్టచందంగా వ్యవహరిస్తున్నాయని అన్నారు. ఈ నెల 27,వ తేదీన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా జరిగే కార్యక్రమంలో ఆటో మోటార్ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విజయవాడ సిటీ ఆటో వర్కర్స్ యూనియన్ సెంట్రల్ సిటీ కార్యదర్శి ఎం. హనుమంతరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్.కె దుర్గావళి, తూర్పు సిటీ కార్యదర్శి బి. రూబేన్ కుమార్, పశ్చిమ సిటీ కార్యదర్శి ఎస్. డి కరిముల్లా, నగర నాయకులు డి. కోటయ్య, తదితరులు పాల్గొన్నారు.

**18 మందితో నూతన కమిటీ**

ఈ సందర్భంగా రైల్వే స్టేషన్ పార్సెల్ ఆఫీస్ ఆటో స్టాండ్ 18 మందితో నూతన కమిటీ ఏర్పడింది. కమిటీ అధ్యక్ష కార్యదర్శులుగా పి.తిరుపతయ్య, ఎం.కొండలరావు, గౌరవ అధ్యక్షులుగా జె.సూర్యనారాయణ, వర్కింగ్ ప్రెసిడెంట్ బి.లక్ష్మణ, ఉపాధ్యక్షులుగా ఎం.రామిరెడ్డి, ఎస్.సురేష్, సహాయ కార్యదర్శులుగా జి.తిరుమలరావు, ఎం.నాగభూషణం, కోశాధికారి బి.వెంకటేశ్వరరావు ఎన్నికయ్యారు.

మాట్లాడుతున్న దుర్గారావు

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.